




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 20 | జూన్ | 2023 | పేజీలు : 14


## పుడమి పులకరించేలా..

# ప్రకృతి పరవశించేలా..

### హరితహారంతో విప్లవాత్మకమైన మార్పు
### రాష్ట్ర రవాణ శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
### వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో హరితోత్సవం

**ఖమ్మం, జూన్ 19(మనం బ్యూరో):** పుడమి పులకరించేలా ప్రకృతి పరవశించేలా హరితహారం పథకం రాష్ట్రంలో విప్లవాత్మమైన మార్పును సృష్టించిందని, రాష్ట్ర సాధన తర్వాత ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో పునర్ నిర్మాణ ఎజెండాను భుజానికి ఎత్తుకుని విజయవంతంగా అమలు చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని సోమవారం హరితోత్సవం సందర్భంగా ఖమ్మం నగరం ఎల్బీ నగర్ లోని ఎన్ఎస్పి కెనాల్ వాక్ వే గట్టు పొడవునా 5 వేల మొక్కలు నాట తలపెట్టిన కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజలు మొక్కలు నాటి ప్రారంభించారు. అనంతరం వెలుగుమట్ల అర్బన్ పార్క్ నందు అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రం పచ్చలహారంలా మారాలనే ఉద్దేశంతోనే ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమం రాష్ట్రంలో ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకొచ్చిందని, కోట్ల చెట్లు నాటడం వల్లే నేడు ఈ మాత్రం పర్యావరణం ను కాపాడుకున్నామని లేనిచో మనం తీవ్ర ప్రమాదంలో పడే వారమని అన్నారు. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో అడవులు 6 శాతం పెరిగాయన్నారు. రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రాధాన్యతా కార్యక్రమాల్లో తెలంగాణకు హరితహారం ఒకటని, మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని,



నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది అని ఆయన అన్నారు. ఇలా ప్రతిఒక్కరూ ఆలోచించటంతో పాటు, ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు దక్కిందన్నారు. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచాయని, ఇలా రాష్ట్రమంతటా పచ్చదనం వెల్లివిరియాలంటే తెలంగాణకు హరితహారం నిరంతర ప్రక్రియలా కొనసాగాలని మంత్రి అన్నారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ మన జీవన విధానంలో భాగం కావాలని, ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటాడంజరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 14, 864 నర్సరీల ఏర్పాటు చేశామని, హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10,822 కోట్ల ఖర్చు చేశామన్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా – స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్టు 2021 ప్రకారం 2015–21 మధ్య రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85 శాతం పెరిగిందని వివరించారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం రోజున 9వ 2లో..



## తెలంగాణాను అప్పుల పాలు చేసిన కెసిఆర్

### –రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 60 వేల కోట్ల మిగులు బడ్జెట్
### – ఇప్పుడు 5 లక్షల కోట్లు అప్పు
### – తెలంగాణా లో గెలిచేది బీజేపీ నే
### – కేంద్ర మంత్రి బి. ఎల్. వర్మ

**భద్రాచలం, జూన్ 19( మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ అప్పులపాలు చేశారని, 60 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో రాష్ట్రం ఏర్పడితే 9 సంవత్సరాలలో 5 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని కేంద్ర మంత్రి బి. ఎల్. వర్మ ఆరోపించారు. సోమవారం జన్ సంపర్క్ అభియాన్లో భాగంగా భద్రాచలం అసెంబ్లీ స్థాయి కార్యకర్తలు, బీజేపీ అనుబంధ మోర్చాలకు దిశా నిర్దేశం చేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ...రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మల్లించి, కెసిఆర్ తానే పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రగల్బాలు పలుకుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం లోని అన్ని వర్గాల ప్రజలకు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, జన్ ధన్ యోజన, జనని సురక్షా యోజన లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. దేశ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వం కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికలలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యావతి తదితరులు పాల్గొన్నారు.



అటవీలో ఏఏ వృక్ష జాతులున్నాయో సంబంధించిన గ్యాలరీని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కలెక్టర్ అనుదీప్, అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు

# అటవీ సంపదను పునరుద్ధరించేందుకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలు

### – ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
### – అడవి సంపద పెరిగి వన్యప్రాణులు సంచారం
### – అడవిని కాపాడేందుకు జిల్లాలో సమర్థవంతమైన అధికార యంత్రాంగం

వివరాలు 2లో..

# అటవీ సంపదను పునరుద్దించేందుకు చేపట్టిన చర్యాలు సత్ఫలితాలు

- ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
- అడవి సంపద పెరిగి వన్యప్రాణులు సంచారం
- అడవిని కాపాడేందుకు జిల్లాలో సమర్థవంతమైన అధికార యంత్రాంగం




**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనంప్రతినిధి) :** అడవుల పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం సెంట్రల్ పార్కులో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల పెంపకానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తరిగిపోయిన అటవీ సంపదను పునరుద్దించేందుకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నట్లు చెప్పారు. వన్యప్రాణులను చూసేందుకు జూ పార్కులకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ఆ స్థితి నుంచి నేడు అడవుల్లో వన్యమృగాలు సంచరించే స్థాయికి చేరుకున్నాయని చెప్పారు. హరిత విప్లవం ప్రారంభమైనదో అడవి సంపదకు మళ్ళీ పెరిగి మన ప్రాంతాల్లో వన్యప్రాణులు సంచరిస్తున్నాయని చెప్పారు. మానవుని. మనుగడ అడవి మీద ఆధారపడి ఉన్నదని, అడవులు లేకపోతే మానవ మనుగడ లేదని మనుగడకు మళ్లీ తిరిగి హరితవనాలు సృష్టించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. మన జిల్లాలో రహదారుల ప్రక్కన, అడవుల్లో మొక్కలు పెంచుతున్నామని చెప్పారు. జిల్లాలో రహదారులు ఎక్కడ చూసినా పచ్చదనంతో ఆహ్లాదకరంగా తయారయ్యాయని చెప్పారు. మనందరం కలిసి పనిచేయడం వల్ల అడవులను పెంపొందించగలమని చెప్పారు. జిల్లాలో సమర్థవంతమైన అధికార యంత్రాంగం ఉన్నదని అడవుల్లో మొక్కలు పెంచుతూ ఆహ్లాదకరంగా తయారు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ గర్వపడే విధంగా రాష్ట్రం ముందుకు పోతున్నదని చెప్పారు. ప్రతి ఒక్కళ్ళు ఒక ఛాలెంజ్ గా తీసుకొని ప్రతి ఉద్యోగి దగ్గర నుంచి మొదలు పెట్టి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నాలుగున్నర కోట్ల మంది ప్రజానీకం కూడా ఛాలెంజ్ గా తీసుకొని ముందుకు పోవాలన్నట్టు ఉత్సాహాన్ని కల్పించి దానిలో ప్రతి రంగాన్ని ఈ రోజు చాలా గొప్పగా తీర్చిదిద్దుతూ ఉన్నామని చెప్పారు. దేశంలో ఎక్కడ లేనటువంటి ప్రయత్నం చేస్తూ ఊహించినటువంటి విధంగా మనం గొప్పగా చెప్పుకునే విధంగా తెలంగాణ బిడ్డలు గర్వపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ప్రధానంగా అడవులకు సంబంధించి గతంలో ఖమ్మం జిల్లా అంటే అడవులకు పెట్టింది పేరని, అటువంటి అడవులు తెలంగాణ రాకముందు అంతరించి పోతుంటే ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా 60 సంవత్సరాల్లో పట్టించుకున్నటు వంటి దాఖలాలు లేవని, కానీ తెలంగాణ ఏర్పడిన తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వచ్చిన తర్వాత ఆలోచన చేసి పర్యావరణ పరిరక్షణకు తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.భావి తరాలకు ఉపయోగపడే వృక్ష సంపదను ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని ఇల్లందు శాసనసభ్యులు హరిప్రియ తెలిపారు. పల్లె, పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు ద్వారా చెట్లను నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు. మొక్కలు పెంచే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే సాధ్యమైందని చెప్పారు. భావితరాలకు మనకు రాబోయే తరాలకు మంచి ఆరోగ్య సంపాదన అందించాలని ముఖ్యమంత్రి భావితరాల కోసం కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన వెంటనే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మాత్రమే కాకుండా యావత్తు ప్రకృతి సంపదలు కాపాడుతున్నటువంటి డిపార్ట్మెంట్ గా మన ముందు ఉంచినటువంటి ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని చెప్పారు. అడవులు అంతరించిపోవడం వల్ల అడవి జంతువులు మళ్ళీ ప్రాణం పోసుకొని ఈ రోజు అడవుల్లో తిరుగుతున్నాయంటే అది ఒక ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చేసినటువంటి ఘనతని చెప్పారు. నిజంగా ఒక చక్కటి కార్యక్రమం ఇల్లెందు పట్టణ ప్రగతిలో చూస్తా ఉన్నామని చెప్పారు. పట్టణ ప్రగతిలో ఆరు లక్షల మొక్కలకు పైగా వేయడం జరిగిందని చెప్పారు. ఇల్లందులో చిట్టడవి పెంపకంతో పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు చేపట్టిన తెలంగాణ హరితహారం కార్యక్రమం ఒక మహా అద్భుతమైన పథకమని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల జిల్లాలో ఎక్కడ చూసినా పచ్చదనంతో ఆహ్లాదకరంగా తయారైందని చెప్పారు. జిల్లాలో హరితహారం కార్యక్రమానికి చేస్తున్న కృషిని అభినందించారు.

**పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

అటవి సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ అనదీప్ తెలిపారు. చెట్లు యొక్క ప్రాముఖ్యతను గమనించి చెట్లను కాపాడేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. పోడు సమస్య పరిష్కారానికి ఒక సంవత్సరం పాటు కఠోరమైనటువంటి కృషి చేశామని సహకారం అందించినటువంటి అటవీ సిబ్బందినకి ధన్యవాదాలు తెలిపారు. అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. అడవులను ద్వసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అటవీ సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అవసరం అనుకుని నరుక్కుంటూ పోతే ఏ ఒక్క చెట్టు కూడా మిగలదని, మానవుని మనుగడలో చెట్లు యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభించడానికి ముందు అటవీ శాఖ యొక్క ప్రగతి నివేదికను అటవీ శాఖ అధికారులు వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రంజిత్, జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఎంపిపి భూక్యా సోనా, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్‌కు శుభాకాంక్షలు వెల్లువ

**అభినందించిన మంత్రి పువ్వాడ అజయ్**





**ఖమ్మం, జూన్ 19(మనం బ్యూరో) :** ఖమ్మం సుడా చైర్మన్ గా బచ్చు విజయకుమార్ మూడు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరం అడుగు పెడుతున్న శుభతరుణంలో బైపాస్ రోడ్ దొరేపల్లి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అభినందించి మాట్లాడారు . సుడా వచ్చినప్పటి నుండి పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. సుడా వల్ల లాభమే గాని నష్టం లేదని అన్నారు . అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ పోతూ ప్రజల మనలను పొందిన సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ ను శాలవతో సత్కరించారు. వారితో ఉన్న అనుభూతిని పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు , సుఢా డైరెక్టర్లు , రియల్ ఎస్టేట్ సభ్యులు , బిల్లర్ అసోసియేషన్ సభ్యులు , టీఎన్జీవో సభ్యులు , ప్రముఖ వ్యాపారస్తులు , ప్రజా ప్రతినిధులు , ప్రజా సంఘుల నాయకులు , వివిధ శాఖల అధికారులు అభిమానులు , శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

---

# పుడమి పలుకరించేలా...

(మొదటి పేజీ తరువాయి)

విడత హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 7 శాతం గ్రీన్ కవర్ పెరిగినట్లు ఆయన అన్నారు. దేశంలో అత్యధిక శాతం గ్రీన్ కవర్ పెరిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. హరితోత్సవం నాడు 2.50 లక్షల మొక్కలు నాటడానికి కార్యాచరణ చేసినట్లు, వర్షాలు పడకపోవడంతో, ప్రస్తుతానికి 60 వేల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 30 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా ఉన్నట్లు, నర్సరీల్లో 60 లక్షల మొక్కలను పెంచుతున్నట్లు ఆయన అన్నారు. సంపదవనాల్లో భాగంగా కలప, పండ్లనిచ్చే మొక్కలు నాటుతున్నట్లు, సుడా,మునిసిపల్ లే అవుట్ల ఓపెన్ స్థలాల్లో పచ్చదనానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, 9 సంవత్సరాల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా పచ్చని తెలంగాణ లక్ష్యంగా కోట్ల మొక్కలు నాటడం జరిగిందన్నారు. సామాజిక బాధ్యత తోనే కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఇండ్లలో, పార్కుల్లో, గ్రామాల్లో, పొలాల్లో అనేక మొక్కలు నాటినట్లు, వీటిని రక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్, ఇల్లందు మునిసిపాలిటీలకు అవార్డులు వచ్చాయని, ఈరోజు రఘునాథపాలెం గ్రామ పంచాయతీకి అవార్డు వచ్చిందని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఒక మొక్కను పెంచాలన్నారు. జిల్లాకు చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మురికికూపంలా ఉన్న గోళ్లపాడు ప్రాంతాన్ని 11 పార్కులతో సుందరంగా, ఆహ్లాదకరమైన ప్రాంతంగా చేసినట్లు, ఒకప్పుడు దుర్గొంధభరితమైన ప్రాంతంగా ఉన్న లకారం ఇప్పుడు నగరంలో ఎంతో విలువైన ప్రాంతంగా మారిందన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కులు ఇంకా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అటవీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.

కార్యక్రమంలో 2023 నర్సరీ డైరెక్టరీని ఆవిష్కరించారు. విశిష్ట సేవలు అందించిన అటవీ శాఖ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, రఘునాథపాలెం జెడ్పిటిసి ప్రియాంక, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తిరువంలాయపాలెం, జూన్ 19 (మనం న్యూస్) :** రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను సుబ్లేడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలిలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామసహాయం మాధవీ రెడ్డి మాట్లాడుతూ దేశం లో మోడీ ప్రభుత్వం కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య,చిచ్చు పెట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుంటే చలించిన రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4080 కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేసి దేశాన్ని ఏకం చేసే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారం లోకి వస్తాయని, అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు నీరుడు లాజర్, సుబ్లేడ్ మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు భూక్యా వీరన్న, చామకూరి శ్రీనివాస్, గుగులోత్ వెంకన్న, దారావత్ నాన్య, రావూరి ఏకయ్య, కూసుమంచి మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య, కూసుమంచి మండల ఎస్సి సెల్ నాయకుడు ఊళ్ళోజు తిరమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వైరా టౌన్, జూన్ 19(మనం న్యూస్) :** రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించు కొని వైరాలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అటు రాష్ట్రంలో ఇటు దేశంలో కార్యకర్తలు అకంటిత దీక్షతో కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకట్ల సంతోష్, రేచర్ల రాముడు, కట్ల నాగరాజు, వెంపటి రంగారావు, యామల భాస్కర్, వైరా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల పుల్లయ్య, యామాల పరమేశ్వరరావు, కోలా వంశీ, రేచర్ల విశ్వనాథం, కట్ల శ్రీకాంత్, ఎస్కె మోషిన్, ఆకుల అప్పారావు, గుత్తికొండ వినోద్, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ రాజేష్ నాయక్, బానోత్ సైదా, నల్లగట్ల రంజిత్,కన్నెగంటి సునీల్,అన్న పోగు నరేష్, సైదా, కుసుమ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై అవగాహన



**మధిర,జూన్ 19(మనం న్యూస్):** మండల పరిధిలోని పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి, పారా మెడికల్ సిబ్బందిచే సోమవారం ఉదయం నుండి పలుచోట్ల లైన్ డిపార్ట్మెంట్ కూ ఐసీడీఎస్ , ఫైర్ సిబ్బంది కీ తో పాటుగా కొన్ని ఎన్ జి ఒ సంఘ సభ్యులు అయినా టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యులకూ సంపూర్ణముగా గుండె జబ్బు -ప్రధమ చికిత్స సిపిఆర్ పై బొమ్మ ద్వారా డెమో చేసి చూపించినారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ప్రాణ పాయ పరిస్థితి ల్లో ఈ సిపిర్ పద్ధతి ద్వారా ప్రాణం పోయవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు మరియు ఫైర్ సిబ్బంది. మధిర మండల ఐసీడిఎస్ సిబ్బంది సీడీపీఓ శారదా శాంతి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు, పిహెచ్సి సూపర్ వైజర్ లు లంకా కొండయ్య, సుబ్బ లక్ష్మి, హెచ్ఇఓ గోవింద్, హెచ్వికౌసల్య, మహాదేవపురా పల్లె దవాఖాన ఎం ఎల్ హెచ్ పి ఐస్వర్య, హెచ్ఎ నాగేశ్వరావు, తది తరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హరితోత్సవం

**ఎర్రుపాలెం ,జూన్ 19(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో ఉసిరి, మందార, తులసి మొదలగు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్, ఉప ప్రధానార్చకులు ఉప్పల విజయదేవ శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు మారుతి వెంకటరమణ , వేద పండితులు విజయ కృష్ణ , సిబ్బంది, పాల్గొన్నారు.



## మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి



**మధిర,జూన్19(మనం న్యూస్):**తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపుమేరకు ఖమ్మం జిల్లా మధిర మండలం మున్నూరు కాపు సంఘం నాయకులు తాసిల్దారు జి. కృష్ణ కి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం తరపున వినతి పత్రం సమర్పించినారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు 40 లక్షల మంది పైగా ఉన్నారు రాష్ట్రంలో మున్నూరు కాపులు అందరు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారిని అధిక శాతం కూలి నాలి చేసుకుంటూ వ్యవసాయ జీవనాధారం చేస్తున్నారని ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఉన్నత విద్యను అభ్యసించి లేదని విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్నారని కూలీలకు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపు తరపున మధిర నియోజకవర్గం అధ్యక్షులు ఆళ్ల కృష్ణ మాట్లాడుతూ మా మున్నూరు కాపు ముద్దుబిడ్డల అభివృద్ధి కోసం మా న్యాయమైన కోరికలు మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మా న్యాయమైన కోరికలు . సుదీర్ఘకాలంగా మేము కోరుతున్న మున్నూరు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి 5000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 32 కేంద్రాల్లో ప్రతి జిల్లా కేంద్రాల్లో మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి కోకాపేటలో మున్నూరు కాపు ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమి ఐదు కోట్ల రూపాయలు నిధులు ఏ విధంగా సరిపోవటం లేదని జనాభా నిష్పత్తి ప్రకారం దానిని రెట్టింపు చేయాలని కోరుతున్నాము మధిర మున్నూరు కాపు అధ్యక్షులు ఆళ్ల కృష్ణ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ మున్నూరు కాపు నాయకులు మండల కార్యదర్శి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, మధిర టౌన్ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణ ,మున్నూరు కాపు సభ్యులు శీపాలశెట్టి వెంకట్రావు, మిరియాల సీతారాములు ,తోట సాయి ,రామిశెట్టి నాగేశ్వరరావు, చలమల శ్రీనివాసరావు ,తాండ్ర తిరుమలరావు ,మత్తె నాగేశ్వరావు ,గుర్రం సురేష్ ,చెన్నం స్వామి, శాఖమూరి రంగారావు, గాజుల నాగేశ్వరరావు, ధనిశెట్టి సంపత్, ఇల్లూరు నవీన్, పెద్ద రెడ్డి సూరి, పోసపాడు సాంబశివరావు ,వలిశెట్టి రాజేష్, కంచర్ల శ్రీనివాసరావు, వి మురళీకృష్ణ, ఏం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..
### పాల్గొన్న టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం. జూన్ 19 (మనం న్యూస్):** మండలంలోని దమ్మాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశాన్ని ఐక్యం చెయ్యడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 150 రోజులు 45 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని, ఆయన పాదయాత్ర స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని కోరారు.



## రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ లో యువత భారీగా పాల్గొనాలి
### టీపీసీసీ రాష్ట నాయకురాలు, బొజ్జ సంధ్య రెడ్డి

**తిరుమలాయపాలెం, జూన్ 19 (మనం న్యూస్) :** తిరుమలయపాలెం మండలం, దమ్మాయి గూడెం లో రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ లో యువత, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టీపీసీసీ రాష్ట్ర నాయకురాలు బొజ్జ సంధ్యా రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.ఆమె మాట్లాడుతూ, 16 సంవత్సరాల వయసు నుంచి 35 సంవత్సరాల వయసు గల యువత, నిరుద్యోగులు ఈ క్విజ్ ప్రోగ్రాం లో పాల్గొనవచ్చని అన్నారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా // మద్ది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 7661899899 అనే నెంబర్ కు మిస్డ్ కాల్ ఇస్తే, ఆటోమాటిక్ గా ఒక వెబ్ లింక్ వస్తుందని, దాని ద్వారా మీరు జులై, 1 వరకు అప్లై చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమములో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజ శేఖర్, ఎంపీటీసీ పాప నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, బాబా సత్యనారాయణ, బెల్లంకొండ శరత్, గుగులోత్ మోహన్ పాల్గొన్నారు.



## లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

**తల్లాడ జూన్ 19 ,(మనం న్యూస్):** తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం ఇచ్చిన ఒక లక్ష రైతు రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అప్పుల్లో ఉన్న రైతులను ఆదుకోవడం కోసం తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీని ప్రకటించి ఇప్పటికీ అమలు కాకపోగా అప్పు రెట్టింపు అయిందని అన్నారు. బ్యాంకులో అప్పులు ఉన్నందున కొత్త అప్పు ఇవ్వటం లేదని, గత్యంతరం లేక రైతులు అధిక వడ్డీకి ప్రైవేటు అప్పులు తీసుకొచ్చి నష్టాల్లో కోరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అయ్యేంతవరకు రైతులను సమీకరించి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి నల్లమౌతూ మోహన్ రావు అయినాల రామలింగేశ్వర రావు దూల జనార్ధన్ తాత తిలక్ షేక్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు

## జక్కంపూడి సత్యనారాయణకు నివాళులర్పించిన ఎంపీపీ

**తల్లాడ జూన్ 19 ,(మనం న్యూస్):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జక్కంపూడి సత్యనారాయణ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సోమవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరాయన మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలను చేశారని, ఆయన సేవలను ఎంపీపీ కొనియాడారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, అన్నారుగూడెం రైతు సమితి అధ్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## తొందరపడి విత్తనాలు నాటొద్దు

### – రైతులకు వ్యవసాయ అధికారులు సూచన

**ఏన్కూరు, జూన్ 19(మనం న్యూస్):** రైతుల తొందరపడి విత్తనాలు నాటొద్దని వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు వి. బాబురావు రైతులకు సూచించారు. సోమవారం హరితహారంలో భాగంగా మండలంలో ఆయన పర్యటించారు. లచ్చగూడెం రైతు వేదిక ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. 60ఎం.ఎం వర్షపాతం నమోదైన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలను వర్షాధారంగా విత్తుకోవాలని సూచించారు. అనంతరం తిమ్మారావుపేట, బురదరాఘవాపురం, ఏన్కూరులోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.నరసింహారావు, ఏఈఓ బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



## పాలడుగులో తాగునీటి సమస్యలను పరిష్కరించండి

### మిషన్ భగీరథ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన బాణోత్ మదన్ లాల్

**వైరా, జూన్ 19(మనం న్యూస్ ):** వైరా మండలం పాలడుగు గ్రామంలో 15 రోజుల నుండి త్రాగు నీరు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నమని సోమవారం ఆ గ్రామానికి వెళ్లిన వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ కు ఆ గ్రామ ప్రజలు వివరించారు .బాణోత్ మదన్ లాల్ అక్కడ నుండి మిషన్ భగీరథ ఈడీ ఏఈ లకు ఫోన్ చేసి మాట్లాడుతూ నీళ్లు రావడం లేదని సమస్యను తెలిపిన ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎండలు విపరీతంగా ఉన్నాయి ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు అందిస్తుందని అలాంటి పథకం పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయవద్దు అని ప్రజలకు వెంటనే త్రాగునీరు అందించాలని అధికారులతో అనడంతో స్పందించిన అధికారులు వెంటనే త్రాగురుని పాలడుగు గ్రామానికి అందిస్తామని ఉన్న సమస్యను పరిష్కరణ చేస్తామని అన్నారు.



## ఆకుపచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం:బాణోత్ మదన్ లాల్

**వైరా టౌన్, జూన్ 19(మనం న్యూస్) :** ఆకుపచ్చని హరిత తెలంగాణ నే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భావితరాల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధంగా హరితహారం కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మ కంగా చేపట్టడం జరిగిందని వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు . సోమవారం వైరా మండలం వల్లాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పలువురు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీలు ఏర్పాటు చేసి చెట్ల ను పెంచే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నేడు నాటిన చెట్లే భవిష్యత్తరాలకు ఎంతో భరోసా కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొటేముచ్చు శారమ్మ, ఉపసర్పంచ్ వేమురి కళ్యాణి, నాయకులు నల్లమోతు శ్రీనివాస్ రావు ,,తుములూరి మురళి ,వేల్పుల నారాయణ ,మేడూరి రామారావు,నల్లమోతు శ్రీనివాస్ రావు, కొమ్మినేని గోవింద రావు, మాదినేని దుర్గాప్రసాద్,షేక్ యాఖూబ్ అలీ,తుమ్మల రాణా ప్రతప్, కొత్త వెంకటేశ్వరావు ,మేదరమెట్ల రాము, కోసుసూరి రామకృష్ణ,మొండెం క్రిష్టాం రాజు, కిలారి కిరణ్ కుమార్,నల్లమోతు నరసింహారావు,యర్రగాని అర్జున్,గుమ్మ నాగయ్య ,కారుకొండ బోసు, మడుపల్లి కృష్ణ,ప్రాన్సీస్ ,నల్లగొండ నాని ,వడ్డెపురి రాము,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కూసుమంచి, జూన్ 19(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాజీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ లోక్ సభ సభ్యులు రాజీవ్ గాంధీ 53 వ పుట్టినరోజు వేడుకలను కూసుమంచి లోని రాజీవ్ చౌక్ లో 10 కే.జి ల కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హఫీజుద్దీన్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుల వారసుడు దేశం మొత్తాన్ని ఐక్యం చేసేందుకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన భారత్ జోడో యాత్రికుడు రాహుల్ గాంధీ గారిని వచ్చే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి దేశ ప్రధానిగా చేయడం మనందరి కర్తవ్యమని పిలుపునిచ్చారు ఈ కార్యక్రంలో రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బెల్లంకొండ శరత్ , బానోత్



పిర్యానాయక్,యడవల్లి రాంరెడ్డి, దాసరి వెంకన్న,మహిళా నాయకురాలు వినోద, కిసాన్ సెల్ నరేష్,లచ్చు,బొంగా నాయక్,వీరభద్రం, కొండ శ్రీను,బెల్లంకొండ కిరణ్,మహమ్మద్ సాజీద్ పాషా,సైదా నాయక్,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గన్యాతండలో బోర్వెల్ నుంచి నీరు విడుదల

**కూసుమంచి జూలై 19 ,( మనం న్యూస్ )** :గత కొద్ది సంవత్సరాలనుంచి గన్యతండ వాసులు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వారు జడ్పీ నిధుల నుంచి బోర్ వేయించాలని జడ్పిటిసి ఇంటూరి బేబీశేఖర్ ని ఆదేశించారు. బోర్ సక్సెస్ అవడంతో సోమవారం నాడు డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ గన్యతండా వాసులకు మంచినీటినీ విడుదల చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ నాగేశ్వరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య , ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా , టిఆర్ఎస్ నాయకులు జీ.వి , ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కిన, వార్డు సభ్యుడు వడ్త్యా బాలకృష్ణ గుగులోత్ దీప్లా , గ్రామ సెక్రెటరీ నర్రా స్రవంతి, నాయకులు బానోత్ వచ్చా,వడ్త్యా బాసు,గూగులోత్ వీరన్న, వడ్త్యా బాలాజీ, బానోత్ కొటియ్య రాంబాబు,మహేందర్, గూగులోత్ మన్న,రవికుమార్, తండవాసలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా తెలంగాణ హరితోత్సవ వేడుకలు

### – పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో భద్రాద్రి పోలీస్ నర్సరీ ప్రారంభం
### – సతీసమేతంగా ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనంప్రతినిధి) :** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు హేమచంద్రపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోతెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ హరితోత్సవం సందర్భంగా 'భద్రాద్రి పోలీస్ నర్సరీ' ని సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి తన సతీమణి ప్రీతితో కలిసి ప్రారంభించారు. భద్రాద్రి పోలీస్ నర్సరీ ప్రారంభోత్సవ సందర్భంగా ముందుగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సుమారుగా ఈ రోజు 600 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మొక్కలు నాటడమే కాకుండా,వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని,భావితరాలకు స్వచ్ఛమైన గాలిని,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ద్వారా కోట్ల మొక్కల్ని నాటి 'పచ్చని తెలంగాణ' గా మార్చుకోవడం జరిగిందని అన్నారు.ఇందులో భాగంగా ఈ రోజు పోలీస్ శాఖ తరపున నర్సరీని ఏర్పాటు చేసి



మొక్కలను నాటే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణలో కూడా ఈరోజు మొక్కలు నాటడం జరిగిందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు,భద్రాచలం ఏఎస్పి పరతోష్ పంకజ్ ఐపీఎస్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పాల్వంచ డిఎస్పి వెంకటేష్,మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు,ఇల్లందు డిఎస్పి రమణమూర్తి మరియు ఆర్మడ్ రిజర్వు ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన నిర్వహణకు బడ్జెట్ కేటాయించాలి

## తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ డిమాండ్




**మణుగూరు జూన్ 19 (మనం న్యూస్) :** 2022 మార్చిలో అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుండి ఎరియర్స్ సహా చెల్లించాలి. కొత్త మెనూకి బడ్జెట్ పెంచాలి. పెండింగ్ బిల్లులు తక్షణం విడుదల చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో రూ.2,000/-లు పెంచుతున్నట్లు ప్రకటించారు. కానీ నేటికీ 18 నెలలు అయినప్పటికీ ఇప్పటికీ వేతనాల జీఓ అమలు కావడం లేదు. జీఓఎంఎస్ నెం. 8 విడుదల చేసినప్పటికీ ఆ జీఓలో నిర్దిష్టంగా ఎప్పటి నుండి జీఓ అమలు చేస్తారో స్పష్టత లేదు. కార్మికులు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినప్పటి నుండి నేటి వరకు ఎరియర్స్ సహా చెల్లించాలి. పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణం ఇవ్వాలి. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి. ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి, కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.మధ్యాహ్న భోజన నిర్వహణకు పెరుగుతున్న ధరలకనుగుణంగా బడ్జెట్ కేటాయింపులే తక్కువ. అవి కూడా నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. దీంతో కార్మికులు అప్పులు చేసి వంట చేయడంతో అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.రోజూ 3 కోడి గుడ్లు పెట్టలేదన్న సాకుతో కార్మికులను వేధిస్తూ తొలగిస్తున్నారు. మరో ప్రక్క గుడ్డు పెట్టడానికి అంగీకరించని స్వచ్ఛంద సంస్థలపై ప్రేమ చూపిస్తున్నారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో శేరిలింగంపల్లి, గండిపేట, మొయినాబాద్, రాజేంద్రనగర్ మండలాల్లో 190 పాఠశాలలను అక్షయ పాత్రకు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం అమలైతే కార్మికులందరూ రోడ్డున పడతారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, గుడ్డుకు అదనంగా బడ్జెట్ను కేటాయించాలని లేదా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలి.జూన్ 20 నుండి కొత్త మెనూ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం హుకుం జారీ చేసింది. ఇప్పుడున్న మెనూకే కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదు. పైగా కొత్తగా కిచిడీ, మిక్స్డ్ వెజిటబుల్ కర్రీ, వెజిటేబుల్ బిరియాని, వారానికి కోడి గుడ్లు పెట్టాలని నిర్ణయించింది. అందుకు బడ్జెట్ కేటాయించకుండా ఈ కొత్త మెనూ పెట్టడం సాధ్యం కాదు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం కొత్త మెనూకి బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నాటు తుపాకులు ఉంటే పోలీస్ స్టేషన్లో అప్పగించండి

## డిఎస్పి రమణామూర్తి



**ఆళ్లపల్లి, జూన్ 19 (మనం న్యూస్):** నాటు తుపాకులు, వేట సామాగ్రి, బాణాలు, ఎవరి దగ్గరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించాలని ఇల్లందు డిఎస్పి రమణమూర్తి సూచించారు, మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో అన్ని గ్రామపంచాయతీల సర్పంచులతో సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో అడవి జంతువులను వేటాడడానికి నాటు తుపాకులు బాణాలను కొంతమంది వ్యక్తులు ఉపయోగించడం జరుగుతుందని వాటి వలన అవగాహన లోపంతో, ప్రమాదవశాత్తు ప్రజల ప్రాణాలకు హానీ వాటిల్లుతుందని అన్నారు. గ్రామాలలో సర్పంచులు ఎవరి దగ్గరైనా ప్రమాదకర నాటు తుపాకులు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించాలని డప్పు చాటింపు వేయించాలని సూచించారు. ఎవరి దగ్గరైనా నాటు తుపాకులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, స్థానిక ఎస్సై రతీష్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతూన్నారని వారు అలాటి నిర్ణయాలు తీసుకోకుండా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉపసర్పంచులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంతో కాలుష్య నివారణ



**కారేపల్లి, జూన్ 19 (మనం న్యూస్) :** పర్యావరణ కాలుష్యాన్ని చేదించే క్రమంలో మొక్కలు నాటడం అనే అంశం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని దీనిలో భాగంగానే ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఎంపీడీవో చంద్రశేఖర్ మండల తహశీల్దార్ శ్రీనివాసరావు, కారేపల్లి ఎస్సై పి రామారావులు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిసరాల్లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ప్రాంతాల్లో 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో హరిత ప్రగతి పదేండ్లకు చేరుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం వల్ల యావత్ రాష్ట్రం మొత్తం అడవుల శాతం పెరిగిందని పర్యావరణ నిపుణుల లెక్కలు చెబుతున్నాయన్నారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటుతూ ఆ మొక్కలు బ్రతికే విధంగా చర్యలు తీసుకుంటే పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చు అన్నారు. మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది అన్నారు. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాస్ రావు, ఏపీఓపి అజయ్, ఏ ఎస్ ఐ నాగరాజు కుమారి, పంచాయతీ కార్యదర్శి యాకలక్ష్మి, జడ్పిటిసి వాంకుడోత్ జగన్, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెదబోయిన ఉమా శంకర్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, రామ్ కిషోర్ నాయక్, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీవకోటికి ప్రాణదారం చెట్టు.. : ఎస్ఐ

## పోలీస్ స్టేషన్లో 100 మొక్కలు నాటిన పోలీస్ సిబ్బంది..





**కరకగూడెం జూన్ 19 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమం పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజా రామ్ ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణంలో సిబ్బందితో కలిసి 100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జీవకోటికి మూలాధారమైన పెంచడం ప్రతి ఒక్కరు బాధ్యతని ఆయన అన్నారు. హరిత తెలంగాణలో ప్రతి ఒక్కరు పాల్గొని హరితహారం కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆకుపచ్చ తెలంగాణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై జీవరాశులకు ఆధారమైన అడవులను పెంపొందించాలని ఆయన కోరారు. గ్రామాలలో ప్రజలను భాగస్వాములు చేస్తూ ప్రతి ఇంటికి 10 మొక్కలు పెంచే విధంగా రూపకల్పన చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, ఆర్ఎస్ఐ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తప్పవు : జెడ్పీటిసి జగన్ నాయక్



**కారేపల్లి, జూన్ 19 (మనం న్యూస్):** ప్రోటోకాల్ పాటించకుండా శిలాఫలకం ఏర్పాటుచేసిన వారిపై చర్యలు తప్పకుండా ఉంటాయని జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం గిరిజన సంక్షేమం సందర్భంగా జరిగిన ఉత్సవాలలో కారేపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి సంబంధించిన పైలాన్ ఆవిష్కరణ శిలాఫలకంలో స్థానిక ఎంపీటీసీ జడల వసంత పేరు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం పేరు లేకుండా శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడానికి ఎవరు బాధ్యత వహిస్తారు చెప్పాలన్నారు. అధికారులు తమ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని, జరిగిన తప్పును సరి చేయాలని, బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. విషయమై జిల్లా అధికారులకు, జిల్లా మంత్రి, పార్టీ బాధ్యులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు ఎస్కే గౌసుద్దీన్, జుంకీలాల్, నాగేశ్వరరావు, ఖలీలుల్లా ఖాన్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజల భవిష్యత్తు రాహుల్ గాంధీ

**కారేపల్లి జూన్ 19 (మనం న్యూస్)** ;కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజల భవిష్యత్తు అని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను సోమవారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కట్ చేసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ప్రాణాలని తృణప్రాయంగా విడిచిపెట్టిన కుటుంబాల నుంచి వచ్చిన రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తు ఆశాకిరణంగా ప్రజలందరూ భావిస్తున్నారన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు నేడు రాహుల్ గాంధీ పడుతున్న కష్టానికి దేశ ప్రజలందరూ అండగా నిలబడ్డారని రాబోయే ఎన్నికల్లో ఈ విషయం ప్రతిపక్షాలకు స్పష్టంగా తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్, గణిత రామారావు, గమిడి నరసింహారావు, వెంకటేశ్వర్లు, బుగ్గ సురేందర్, పులసమ్ భద్రం, మహిళా నాయకులు లక్ష్మి, వెంకటమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంతో ఆకుపచ్చని తెలంగాణ ఆవిష్కృతం

## తొమ్మిదేండ్లలో ఆకుపచ్చ భూములు



**తిరుమలాయపాలెం, జూన్ 19 (మనం న్యూస్) :** తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకొనేందుకు సీఎం కేసీఆర్ అనేక పథకాలకు అంకురార్పణ భవిష్యత్ తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలి, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే సీఎం కేసీఆర్ గొప్ప సంకల్పం నుంచి పుట్టినదే తెలంగాణకు హరితహారం పథకం,మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్తోపాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.పచ్చదనం పెంపులో దేశంలోనే అగ్రగామి రాష్ట్రం గా తెలంగాణప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచిందివన మహోద్యమం హరితోత్సవం అని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అన్నారు.సోమవారం మండల పరీధీలోనీ కోక్కిరేణీ, తెట్టెలపాడు,పిండీప్రోలు గ్రామంలో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా నిర్వహించే తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భవిష్యత్ తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలి, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే సీఎం కేసీఆర్ గొప్ప సంకల్పం నుంచి పుట్టినదే తెలంగాణకు హరితహారం పథకం అని ఆయన తెలిపారు.దశాబ్దాలపాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం.. నేడు పచ్చని పంటలతో, మైదాన ప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో మూడమూచ్చటగా ఉన్నది. తెలంగాణలో ఈ 9 ఏళ్లలో కోట్ల మొక్కలతో పురి విప్పిన నెమలి వలే తెలంగాణ పచ్చని చెట్లతో నాట్య మాడుతున్నది అని ఆయన అన్నారు.హరితహారంతో ఆకుపచ్చని తెలంగాణ ఆవిష్కృతం కావడం జరిగింది అని ఆయన తెలిపారు.ఎనిమిదేండ్లలో ఆకుపచ్చని అడుగులు వేయడం జరిగింది అని ఆయన తెలిపారు.తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకొనేందుకు సీఎం కేసీఆర్ అనేక పథకాలకు అంకురార్పణ చేయడం జరిగింది అని అన్నారు.భవిష్యత్ తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలి, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే సీఎం కేసీఆర్ గొప్ప సంకల్పం నుంచి పుట్టినదే తెలంగాణకు హరితహారం పథకం అని ఆయన తెలిపారు. హరిత వనాల్లో వంద శాతం పచ్చదనం సాధించామని తెలిపారు.మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్తోపాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి అని ఆయన అన్నారు.పచ్చదనం పెంపులో దేశంలోనే అగ్రగామి రాష్ట్రం గా తెలంగాణ .సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచింది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో జయరాం నాయక్, ఎస్సై వరాల శ్రీనివాస్, ఎంపీవో రాజేశ్వరీ, కో. ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్, వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీత రామ్ రెడ్డీ, ఎంపీటీసీలు గుగ్గిళ్ళ అంబేద్కర్, ఏపురి.నాగేశ్వరరావు, పులుగుజ్జు.వెంకటేశ్వర్లు, సర్పంచులు గంట. నిర్మల, పుసులురి. మంజుల, నామ.ప్రసాద్ ఏపీవో నర్సింహారావు, ఇసి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ లు,అయా గ్రామ కార్యదర్శులు, టి ఏ లు, ఫీల్ అసిస్టెంట్ లు, ఐకేపీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వ అలసత్వం

## –రుణమాఫీ, పరిహారం వెంటనే ఇవ్వాలి : సిపీఐ(ఎం)



**కారేపల్లి, జూన్ 19 (మనం న్యూస్)** ;బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో అలసత్వం ప్రదర్శిస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. రైతు రుణమాఫీ చేయాలని, ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని, పోడు భూముల పట్టాలు ఇవ్వాలని, పోడులో గిరివికాస పథకం అమలుచేయాలని డిమాండ్ల తో కూడిన వినతిపత్రంను కారేపల్లి తహసీల్ధార్ తుమాటి శ్రీనివాస్కు సోమవారం సీపీఐ(ఎం) బృందం అందజేసింది. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ రుణామాఫీ హామీ ఇచ్చి నాల్గేండ్లు దాటిని అమలు చేయక పోవటం విచారకరమన్నారు. రుణాలు మాఫీ కాక కొత్తరుణాలు ఇవ్వక పోగా రుణాలు చెల్లించాలని బ్యాంకులు రైతులకు లీగల్ నోటీసులు జారీ చేస్తున్నాయన్నారు. రుణాలు ఉన్నాయని ప్రభుత్వ సబ్సీడీలను సైతం బ్యాంకర్లు నిలుపదల చేస్తున్నారని తెలిపారు. పోడుకు హక్కు పత్రాలు ఇవ్వటంలో కాలయాపన వద్దాన్నారు. కాలయాపనతో రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపారు. పోడులో సాగుకు అవసరమైన బావులు, బోర్ల తవ్వకానికి, విద్యుత్ సౌకర్యా కల్పనకు అటవీ శాఖ అడ్డు చెప్పుతుందన్నారు. పోడు హక్కు భూమికి ఎలాంటి అంక్షలు లేకుండా సాగుకు అనుమతించాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుంటే రైతాంగాని సమీకరించి అందోళనకు సిద్దం చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, పొట్లకాయల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**కారేపల్లి, జూన్ 19 (మనం న్యూస్) :** మున్నూరు కాపు కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించి, చేయూతనివ్వాలని ఆ సంఘం వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ పగడాల మంజుల కోరారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక కాపు సంఘం నాయకులతో కలిసి తహసిల్దార్ శ్రీనివాసరావుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాలను సమానంగా చూస్తున్నామని చెబుతున్న తెలంగాణ ప్రభుత్వం మున్నూరు కాపుల పట్ల వివక్ష చూపిస్తుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది మున్నూరు కాపులు ఉన్నారని, అందులో చాలామంది పేద, నిరుపేద కుటుంబాలకు చెందినవారు ఉన్నారన్నారు. మున్నూరు కాపులకు ఆర్థికంగా బలపడాలంటే ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధిని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అనేకమంది జీవనోపాధి లేకుండా నిరుద్యోగులు, రోజువారి కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది ఐదువేల కోట్ల రూపాయలు కేటాయించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో కాపు విద్యార్థిని, విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మించేందుకు ఎకరం స్థలాన్ని కేటాయించి రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయాలన్నారు. కోకాపేటలో మున్నూరు కాపులకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలం ఐదు కోట్ల రూపాయలు ఏ విధంగా సరిపోవడంలేదని జనాభా ప్రాతిపదికన అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు గమ్మిడి నరసింహారావు, గణితి రామారావు,ఉ ంగరాల సుధాకర్, పొట్లకాయల రమేష్, కుందనపల్లి నరేందర్, కేతిమాల శ్రీను, షేరు వెంకటేశ్వర్లు, ఇప్ప సత్యం, ముత్యాల సురేష్, హనుమకొండ సర్వయ్య, నూకల శ్రీధర్, కావేటి నాగేశ్వరరావు, గంగారపు జానకి రాములు, చందనూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల సర్వే



**కారేపల్లి రూరల్, జూన్ 19 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ పరస అనంతరామయ్య ధర్మ సంస్థ ఆధీనంలో ఉన్న దేవాలయ భూములను సోమవారం సిబ్బంది సర్వే నిర్వహించారు. కొత్తగూడెం డివిజన్ అధికారి బేల్ సింగ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్న కట్టుగూడెం, గోవిందు తండా గ్రామాలలో భూములకు సంబంధించిన సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 5 రోజులపాటు ఆలయ పరిధిలో ఉన్న భూములను సర్వే నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సర్వేలో 150 ఎకరాల భూమిని కొలత రాళ్లు లేని చోట రాళ్లు పాతిస్తూ ఎంజాయ్ మెంట్ సర్వే చేయడం జరిగిందన్నారు. ఐదు రోజులలో మాదారం గ్రామ పరిధిలో ఉన్నటువంటి మొత్తం 456 ఎకరముల భూమిని పూర్తిగా డీ మార్క్ చేస్తూ ఎంజాయ్మెంట్ సర్వే చేశామన్నారు. ఈ సర్వేలో ధర్మ సంస్థ ఈవో వేణుగోపాలచార్యులు, సర్వేయర్ పసునూరి అనిల్, డిప్యూటేషన్ సిబ్బంది, ధర్మ సంస్థ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చు : ఎస్ఐ వీరప్రసాద్



**వైరా, జూన్ 19(మనం న్యూస్ ) :** పోగొట్టుకున్న, దొంగిలించబడిన ఫోన్లను సీఈ ఐఆర్ అప్లికేషన్ ద్వారా సులభంగా గుర్తించొచ్చ ని సీఐ తాటిపాముల సురేష్ తెలిపారు.ఏప్రిల్ 15వ తేదీన మండల కేంద్రం వైరా రెండవవార్డుకుచెందిన చిట్టోజి నరసింహ చారి అనే యువకుడు తన ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోలీసులు ట్రాక్ చేసి బాధితుడి ఫోన్ను గుర్తించి అతడికి అప్పగించినట్లు సీఐ తెలిపారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా వెబ్సైట్లో ఫోన్కు సంబంధించి పూర్తి వివరాలను నమోదు చేస్తే పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించొచ్చని సీఐ తెలిపారు.ఎస్సై వీరప్రసాద్, కానిస్టేబుళ్లు విజయ్, చిరంజీవికి బాధితులు నరసింహ చారి కృతజ్ఞతలు తెలపగా,సీఐ సిబ్బందిని అభినందించారు.

# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**మధిర,జూన్ 19(మనం న్యూస్ ):**మదిర మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డు అంబర్ పేట కు చెందిన వినుకొండ రమేష్ ( 26) అనే వ్యక్తి కుటుంబ కలహాల వలన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతిని భార్య పుట్టింటికి మళ్లీ తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురై ఉరివేసుకున్నట్లు సమాచారం. దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి రిస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ జ్యోతి తరలించారు.



# మెర్క్యూరియల్ రైస్ ఆఫ్ తెలంగాణ బుక్ ను అందుకున్న ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జూన్ 19(మనం న్యూస్):** తెలంగాణ స్వప్నం సాకారమై తొమ్మిది వసంతాలు పూర్తయి, పదో వసంతంలోకి అడుగిడిన సందర్భంగా అపూర్వ స్వాగతం పలుకుతూ నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో సాధించిన ప్రగతిని, వివిధ రకాల శాఖల అభివృద్ధి పురోగతిని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర పౌర సమాచార శాఖ వారిచే ఆవిష్కృతమైన మెర్క్యూరియల్ రైస్ ఆఫ్ తెలంగాణ బుక్ ను హైదరాబాదులోని సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్, సిఎస్ శాంత కుమారి, చేతుల మీదుగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అందుకున్నారు.

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హరిత పండగ



**కారేపల్లి రూరల్, జూన్ 19 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం ఆలయంలో దేవాదాయశాఖ కొత్తగూడెం డివిజన్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం చేపట్టారు. సోమవారం ఆలయ ఆవరణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల రాష్ట్రంలో వాతావరణ సమతుల్యత ఏర్పడిందన్నారు. ఆలయాల్లో సైతం ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం వల్ల వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణ, మానసికమైన ప్రశాంతత నెలకొనే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలచార్యులు, జోనల్ సర్వేరు అనిల్ కుమార్, ఆలయ అర్చకులు కొత్తలంక కైలాస శర్మ, సిబ్బంది మూడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని ప్రకృతి నే భవిష్యత్తు తరాలకు మనమిచ్చే వరం

## సత్తుపల్లి అర్బన్ పార్కులో హరితోత్సవం

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి జూన్ 19(మనం న్యూస్) :** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి డివిజన్ అటవీశాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి అర్బన్ పార్క్ వద్ద నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ముందుగా సత్తుపల్లి డివిజన్ ఫారెస్ట్ పరిధిలోని అడవులలో దొరికే వివిధ అటవీ చెట్ల విత్తనాలను, సంచరించే వన్య ప్రాణుల పోటోలను, అడవుల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, అడవుల అందాల ఫోటోల ప్రదర్శనను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సందర్శించారు. సత్తుపల్లి డివిజన్ పరిధిలో ఉత్తమ విధి నిర్వహణ పురస్కారాలు పొందిన ఫారెస్ట్ అధికారులను సన్మానించి ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ, అంతరించిపోతున్న అడవులకు పునరుజ్జీవం పోయడం. ఫల, ఔషధ మొక్కలు పెంచి ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే చేపట్టిన ఎనిమిది ఎటుచూసినా పచ్చదనం విరజిల్లుతుందని, భవిష్యత్తు తరాలకు మనం ఇచ్చే గొప్ప వరం ప్రకృతినని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి, వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సుభాషిని, కల్లూరి ఎసిపి రామాంజనం, పట్టణ సిఐ కరుణాకర్, ఎస్ ఐ బి. రాము, ఎంపీపీ దొడ్డ హైమావతి, మున్సిపల్ కమిషనర్ సుజాత ,మున్సిపల్ చైర్మన్, కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, వార్డ్ కౌన్సిలర్లు, అద్దంకి అనిల్, చాంద్ బాషా, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# సర్వర్ మొరాయించడంతో దరఖాస్తుదారులకు తీవ్ర ఇక్కట్లు

**ముదిగొండ, జూన్ 19(మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేతివృత్తులకు ఆర్థిక సాయం లక్ష రూపాయలు ప్రకటించడంతో మండలాల్లో ప్రతి ఒక్కరూ చేతివృత్తులు చెందినవారు కుల, ఆదాయ ధ్రువీకరి పత్రం కోసం మండల కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కనీసం ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో ఎక్కడ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలో తెలియని పరిస్థితి. గత వారం రోజులుగా సందడిగా ఉన్న తహశీల్దార్ కార్యాలయాలు నుండి ఎప్పటి వరకు రావలసిన ధ్రువీకరణ పత్రాలు ఎలా తీసుకోవాలో తెలియదు. ఈ నెల 20వ తేదీన ఆఖరి తేదీ కావడంతో అందరూ తాసిల్దార్ కార్యాలయం వద్ద గంటలు తరబడి వేచి ఉంటున్నారు. తేదీన దరఖాస్తు చేసుకుంటే ఇప్పటివరకు ధ్రువీకరణ పత్రాలు అందడం లేదని కొందరు ఫైరవి చేసుకున్న వారికి వెంటనే అందుతున్నాయని తమను ఏ అధికారి పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. దీని తోడు కుల ఆదాయం ధ్రువీకరణ పత్రాలు పొందటం చాలా ప్రస్తుతం అయింది. దీన్ని ఆసరా చేసుకున్న అమాయక దరఖాస్తుదారులు 300 నుంచి 600 వరకు వసూలు చేస్తూ త్వరితగతిన ఇప్పిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి

: చేతివృత్తుల వారికి ఆర్థిక సాయం లక్ష మేము ఇప్పిస్తే మా 20000 ఇస్తే వెంటనే మీకు ఆర్థిక సాయం వెంటనే అందజేస్తామని దళారులు చెప్పడంతో అమాయక ప్రజలు దళాలను ఆశ్రయించడం జరుగుతుంది.

తాసిల్దార్ వివరణ కోరగా సర్వర్ ప్రాబ్లం వల్ల కొంత ఆలస్యం జరగడం వాస్తవమే. ఈ రోజు నుండి వేగంగా జరుగుతున్నాయని ఎవరు ఎవరిని ఆశించాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు.



# నెలాఖరు వరకు రూ.లక్ష బీసీ పథకం గడువు పొడగించాలి

## – సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, జూన్ 19 (మనం న్యూస్) :** వెనుకబడిన వర్గాల రూ. లక్ష పథకం గడువు మంగళవారం నాటితో ముగుస్తున్న నేపథ్యంలో ఈ నెలాఖరు వరకు పొడగించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికీ అత్యధికులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో పథకానికి అప్లై చేసుకోలేక పోయారని తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రాల కోసం తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని పేర్కొన్నారు. మీ సేవలో దరఖాస్తు చేసి తహసిల్దార్ కార్యాలయంలోని బాక్సుల్లో వేస్తే రోజుల తరబడి ఆ పెట్టెలు తెరిచే పరిస్థితి లేకుండా వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. మరోవైపు ఈ పథకం గడువు సమీపిస్తుండడంతో దరఖాస్తుదారుల నుంచి తీవ్రమైన ఒత్తిడి వస్తుండడంతో విద్యార్థుల సర్టిఫికెట్లను పక్కకు పెట్టి ఈ దరఖాస్తుల మీదనే రెవెన్యూ సిబ్బంది దృష్టి కేంద్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. రూ లక్ష బీసీ పథకం గడువు తేదీ పొడిగిస్తే విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి వీలవుతుందని సూచించారు. దీనికి తోడు రూ. లక్ష పథకం విషయంలో పైరవీలు కూడా ఊపందుకున్నట్లు తెలుస్తోందని, అధికారులు దీనిపై దృష్టి సారించి నిజమైన అర్హులకి లబ్ధి చేకూరేలా చూడాలని కోరారు. అధికార పార్టీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పదుల సంఖ్యలో దరఖాస్తులు తీసుకువస్తే వెంటనే సైట్ ఓపెన్ చేసి వాటిని క్లియర్ చేస్తున్న అధికారులు, పైరవీలు లేని అప్లికేషన్లను మాత్రం రోజుల తరబడి పెండిరగ్లో పెడుతుండడం సరికాదని నున్నా పేర్కొన్నారు. బీసీ పథకం దరఖాస్తుల గడువు పొడిగిస్తే చాలా సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్న దృష్ట్యా తక్షణం ఈ నెలాఖరు వరకు పొడిగించాల్సిందిగా కోరారు.



# పచ్చదనం పెంచే అతి పెద్ద ప్రయత్నం

## 'తెలంగాణకు హరితహారం : ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జూన్ 19(మనం న్యూస్):** సత్తుపల్లి మండల పరిధిలోని బేతుపల్లి గంగారం 15వజి బెటాలియన్, లో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల హరితహారం దినోత్సవంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాడెంట్ సయ్యద్ జమీల్ బాషా తదితర అధికారులు కలిసి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పచ్చదన్న పెంచేందుకు చేస్తున్న ప్రయత్నమే తెలంగాణకు హరితహారం అని, ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంతో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, భూభాగంలో 33శాతం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, తెలంగాణలో సమృద్ధిగా వానలు కురిసేందుకు, అడవులను రక్షించి, చెట్లను పెంచి పచ్చదనాన్ని కాపాడటమే లక్ష్యంగా.. ''వానలు కురవాలి వానరాలు వాపస్ రావాలె'' అనే నినాదంతో తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఏడు శాతం అడవులు పెంచిన ఘనత ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్ని దేఅన్నారు. ఈ కార్యక్రమంలో 15వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ పాషా, కల్లూరు ఏసిపి రామానుజం, బెటాలియన్ ఎస్సలు, ఏఎస్ఐలు, స్థానిక ఎంపీడీవో సుభాషిని, ఎంపీపీ దొడ్డ హైమావతి, జడ్పిటిసి సభ్యులు రామారావు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు, బెటాలియన్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**నేలకొండపల్లి, జూన్ 19(మనం న్యూస్) :** మండలంలోని రాజేశ్వపురం, చెన్నారం గ్రామాలలో బాధిత కుటుంబాలను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం చేశారు. మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఎంపీటీసీ జటంగి చంద్రమ్మ భర్త వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సోమవారం వెంకటేశ్వర్లును పరామర్శించి, యాక్సిడెంట్ గల కారణాలను తెలుసుకొని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని చేన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చేకూరి పవన్ కుటుంబాన్ని పరామర్శించి 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పవన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జ రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నాయకులు కోటి సైదారెడ్డి, వజ్జ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

**నేలకొండపల్లి, జూన్ 19(మనం న్యూస్) :** మండలం లోని మండ్రాజుపల్లి గ్రామంలో నేటి నుండి రెండు రోజులపాటు జరగనున్న సిపిఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తల్లో రాజకీయ సైదాంతిక అవగాహనను పెంచేందుకు ప్రజా సమస్యలపై ఉద్యమించేందుకు మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో భాగంగా ఉదయం 9 గంటలకు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ తరగతి బోధిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆర్ఎస్ఎస్ రాజకీయాలు– ప్రమాదాలు అనే అంశంపై పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ క్లాస్ చెబుతారన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు పార్టీ కార్యక్రమం– నిర్మాణం అనే అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ కర్తవ్యాలు అనే అంశంపై జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు తరగతి బోధిస్తారన్నారు. ఎన్ని అత్యవసర పనులు ఉన్న, రాజకీయ శిక్షణా తరగతుల ప్రాధాన్యతను గుర్తించి పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజాసంఘాల బాధ్యులు సోషల్ మీడియా బాధ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ పాల్గొన్నారు.



## హరితహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, జూన్ 19(మనం ప్రతినిధి):** హరితహారం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ను పురస్కరించుకొని అటవీశాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ సహాయ కలెక్టర్ పింకేష్ కుమార్ అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ డి ఎఫ్ ఓ రవికిరణ్ ఎస్పీ శరత్చంద్ర పవర్ లతో కలిసి కలెక్టర్ తెలంగాణ హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ పార్క్ లో మొక్కలను నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... మొక్కల ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ ముందుగా తెలుసుకోవాలన్నారు. హరితహారం కార్యక్రమం విశిష్టత ఇతర దేశాలు గౌరవించినంతగా మన దేశంలో లేదని అందుకే పర్యావరణ సమతుల్యత లేకపోవడం వాతావరణం ప్రభావం చూపుతున్నది అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కల గురించి ఆలోచిస్తూ ప్రచారం చేస్తూ సంరక్షణ బాధ్యతను చేపడుతూ ప్రతి ఇంటికి 6 మొక్కలను ఇస్తూ నాటింపచేయాలన్నారు. ఈ జీవన ప్రక్రియ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. జిల్లాలో 8 లక్షల ఎకరాల విస్తీర్ణం ఉందని 3.60 లక్షల ఎకరాలు అడవి ఉండి తీరాలన్నారు. మొక్కల నాటడం సామాజిక బాధ్యతగా గుర్తిస్తూ ప్రజా ఉద్యమంలా మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ... 30% అడవులు ఉండాల్సి ఉండగా 23 శాతం మాత్రమే ఉందని సకాలంలో వర్షాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న మన్నారు. ప్రతి ఇంటిలో మామిడి జామ నిమ్మ మొక్కలే కాక పూల మొక్కలు కూడా



నాటుకోవాలన్నారు. పెరుగుతున్న జనాభా కనుగొనంగా మొక్కలు శాతం పెరగవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం హరితహారం పై నిర్వహించిన పోటీ పరీక్షలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించారు. అంతకుముందు అటవీశాఖ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద ఉన్న మదర్ తెరిసా విగ్రహం వద్ద నుండి బస్టాండ్ వరకు నిర్వహించనున్న తెలంగాణ హరితోత్సవం ర్యాలీని దశాబ్ది ఉత్సవాల మోడల్ అధికారి మహబూబాబాద్ శాసనసభ్యులు జిల్లా అటవీ శాఖ అధికారి రవికిరణ్ తో కలిసి శంకర్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ పాటలచే హరితోత్సవం కార్యక్రమ విశిష్టతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి జడ్పిటిసి ప్రియాంక మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ జిల్లా అధికారులు అటవీ శాఖ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**గార్ల జూన్ 19(మనం న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయి బాబా



దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాహుల్ గాంధీ కలకాలం అయురారోగ్యాలతో జీవించాలని దేవుణ్ణి ప్రార్థించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ మలోత వెంకట్ లాల్, జాతీయ శక్తి అవార్డ్ గ్రహీత షంసద్ బేగం మాట్లాడుతూ దేశంలో చీకట్లను చీల్చుకుంటూ ద్వేషాన్ని పారదొలుతు దేశాన్ని ఏకం చేయటానికి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రజల కష్ట సుఖాలను వింటూ పాదయాత్ర చేసిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాపన్ పల్లి సుందర్ ,లింగాల జెన్నయ్య, అల్లం వెంకటేశ్వర్లు, నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు గోసు నాగేష్, సురేష్, దికొండ రాము, మంగీలా నాయక్ ,హరి, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



**మహబూబాబాద్, జూన్ 19(మనం ప్రతినిధి):** గ్రీవెన్స్ లో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం.డేవిడ్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కురవి మండలం మొదగులగూడెం గ్రామానికి చెందిన కొమ్మరాజుల రాములమ్మ తనకు తాను గ్రామ శివారులో గల కొంత భూమిని తన కూతురు వేరే కారణం తో నన్ను మోసం చేసి తన పేరుపై కొంత భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని,పట్టా పాసుపుస్తకము తీసుకున్నదని అన్యాయంగా తన పేరుపై ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న తన కూతురిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరారు.కేసముద్రం మండలం ఉప్పారపల్లి గ్రామానికి చెందిన తిరుగుడు వీరస్వామి తన పెద్దకుమారుడు 4వ బెటాలియన్ లో ఉద్యోగం చేస్తూ తనను తన భార్యను పట్టించుకోకుండా, బెదిరింపులకు పాల్పడుతున్నాడని కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నదని తన కుమారుడు ప్రభుత్వ ఉద్యోగిగా ఉండడం వలన వృద్ధాప్య పెన్షన్ కూడా రావట్లేదని తమ బ్రతుకు దెరువుకు తమ కుమారుడి జీతం నుండి 10 వేల రూపాయలను నెలవారీగా ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.నరసింహులపేట మండలం రామన్న గూడెం గ్రామం బొడ్యతండా కు చెందిన సురేష్ తన కుమారునికి మరిపెడ ఎస్టీ గురుకులంలో 6వ తరగతి ప్రవేశానికి అవకాశం కల్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన భూక్య శాంతి తనకు 371/2/2 లోని 20 గుంటల భూమి రికార్డు పరంగా 1958 పట్టా ల్యాండ్ గా తన పేరుపై ఉండగా ఎన్ ఓ సి కొరకు దరఖాస్తు చేసుకోగా గవర్నమెంట్ భూమి అని తనకు ఎన్ ఒ సి నిరాకరిస్తున్నారని, అందులో ఇదివరకే అన్ని పర్మిషన్ ల తో ఇంటిని నిర్మించుకున్నానని అట్టి భూమి పై ఎన్ ఒ సి ఇప్పించగలరని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన (92 ) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు తగు చర్యలకై ఆదేశించనైనది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## రెవెన్యూ ఉద్యోగుల నిరసన

**మహబూబాబాద్, జూన్ 19:(మనం న్యూస్) :** మహబూబాబాద్ తహశీల్దార్‌పై ఆదివారం జరిగిన దాడికి నిరసనగా మహబూబాబాద్ ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగులు సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగరీత్యా సర్వేకు వెళ్లిన తహశీల్దారుపై గిరిజనుల దాడి విచారకరమన్నారు. ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది టీఎన్జీవో, ఎన్జీవో నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో హరిత విప్లవం : ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్

**మహబూబాబాద్, జూన్ 18:(మనం న్యూస్) :** తెలంగాణలో హరిత విప్లవం వస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారులు నిర్వ హిస్తున్న హరితహార దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శాఖ అధికారులు చేపట్టిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జమాండ్లపల్లి శివారు లో గల అర్బన్ పార్కులో, జిల్లా ఫారెస్ట్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన హరితహారం ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ కే శశాంకతో కలిసి తిలంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం





హరితహార కార్యక్రమానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి అడవుల పెంపకం పై దృష్టి సారించారని అన్నారు. రాబోయే తరాలలో మొక్కలు నాటినదే మానవమనుగడ కొనసాగదని అందుకు హరిత హారం కార్యక్రమం అవసరమని ఎనిమిది సంవత్సరాలుగా హరితర కార్యక్రమాన్ని నిర్వహించి హరిత తెలంగాణగా మార్చారని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి మానవ మనుగడకు తోడ్పాటును అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరి కృషి వల్లనే హరిత విప్లవం సాధించుకోవడం సాధ్యమవు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ రవి కిరణ్ ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి ఫరీద్ గారు, యాళ్ల మురళీధర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ బృందం తదితరులు ఉన్నారు

## హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : సర్పంచ్ కడెం యాకయ్య



**తొర్రూర్, జూన్ 19( మనం న్యూస్):** తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అమ్మాపురం గ్రామ సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరిత దినోత్సవాన్ని పురస్కరించుకుని తొమ్మిదవ విడత హరితహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమ్మాపురం గ్రామంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటిన అనంతరం మాట్లాడారు. గ్రామ ప్రజలంతా హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ బానోత్ సుధాకర్, వార్డు సభ్యులు శ్రీకాంత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ,ఫీల్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య,అంగన్వాడి టీచర్లు కవిత, సరోజన, అలివేలు ఆశ వర్కర్లు ఉపేంద్ర, శ్రీలత గ్రామపంచాయతీ సిబ్బంది, అశోక్,యాకయ్య, మల్లమ్మ,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల లక్ష్మయ్య ఆశయ సాధన కోసం ముందుకు సాగుదాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**మహబూబాబాద్, జూన్ 19(మనం న్యూస్) :** అమరజీవి సిపిఎం సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మయ్య చూపిన ఎర్ర జెండా అడుగుజాడల్లో చేసిన పోరాటాన్ని ముందుకు తీసుకొని పోవడం కోసం, కష్టజీవుల, పేదల సమస్యల సాధన కోసం ముందుకు సాగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం ఆకుల లక్ష్మయ్య 17 వర్ధంతి సభ బానొత్ సీతారాం అధ్యక్షతన పెరుమాండ్ల జగన్నాథం భవన్లో 17 వ వర్ధనతి సభ నిర్వహించారు. ఈ సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల సాధన కోసం జీవితకాలం పోరాడిన గొప్ప నాయకుడు లక్ష్మయ్య అని అన్నారు. పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు కావాలని వారికి సకల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాల్లో ముందుండి పోరాడారని అన్నారు. ఈరోజు ఎర్రజెండా పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, పేదలు, ఆకలి, దరిద్రం ఉన్నంతకాలం పోరాటాలు, ఎర్ర జెండా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడడమే లక్ష్మయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, గుణగంటి రాజన్న, ఆకుల రాజు నాయకులు కుర్ర మహేష్, అల్లి శ్రీనివాస్ రెడ్డి,నల్లపు సుధాకర్, కుమ్మరిగుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, చాగంటి భాగ్యమ్మ, బానోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వల్లే మానవ మనుగడ సాధ్యం

### జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్



**తొర్రూర్, జూన్ 19 (మనం న్యూస్):** తొర్రూరు మండలంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని గోపాలగిరి గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన అనంతరం ప్రకృతి పునరుజ్జీవనాన్ని తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరి మదికి ఎకెలా చేయటంలో సీఎం కేసీఆర్ సక్సెస్ అయ్యారని, ఆయన కృషి, పట్టుదల ఫలితాలే దశాబ్ది తెలంగాణలో మన కండ్ల ముందు కనిపిస్తున్నాయని అన్నారు. తొర్రూర్ మండలంలో ఎమిదేండ్లలో నాటిన 2 కోట్ల మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్తోపాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచింది. ఇందుకు ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుచేసింది ఇట్టి కార్యక్రమం లో సింగారపు కుమార్ ఎంపీడీఓ గౌస్ పాషా ఎంపీవో, పార్థసారథి ఏపీవో, రాయిశెట్టి వెంకన్న, గ్రామసర్పంచ్,కృష్ణ, కిషన్ సుధాకర్ టి ఏ లు, శ్రీరామ్ రెడ్డి గ్రామకార్యదర్శి, ఫీల్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు సభ్యులు,గ్రామస్థులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# అభివృద్ధికి కేరాఫ్ డోర్నకల్ నియోజకవర్గం

- ప్రజలకు సంక్షేమం, గ్రామాలకు ప్రగతి
- అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, జూన్ 19(మనం న్యూస్):** ప్రజలకు సంక్షేమం, గ్రామాలకు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి కేరాఫ్ గా నియోజకవర్గాన్ని మార్చానని, గడచిన నాలుగేళ్లుగా చేసిన పనులు అందరి కళ్ల ఎదుటే ఉన్నాయని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు, ఫించన్లు అందిస్తున్నామని, బీఆర్ఎస్ తోనే నేడు గ్రామాలు నూతన శోభను సంతరించుకుని పచ్చదనంతో ఫరిడవిల్లుతున్నాయన్నారు. సోమవారం ఆయన మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం, గాలివారిగూడెం గ్రామపంచాయతీల పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి శంకుస్థాపనలు చేసి, గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసున్నారు. వారికి కావల్సిన వసతులను మంజూరు చేస్తూ, సకాలంలో పనులు పూర్తి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. తొలుత అబ్బాయిపాలెం, గాలివారిగూడెం గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. అనంతరం జరిగిన రోడ్ షోలో మాట్లాడుతూ కేసీఆర్ విజన్ తోనే నేడు హరిత తెలంగాణ, పచ్చటి తెలంగాణ సుసాధ్యమైందని కొనియాడారు. పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, రోడ్లకు ఇరువైపులా మొక్కల పెంపకం, తదితర కార్యక్రమాలతో గ్రీనరీలో నేడు బెంగళూరును వెనక్కి నెట్టి ముందు స్థానంలోకి వచ్చామన్నారు. నేడు పల్లెలు పచ్చదనానికి ఆహ్లాదానికిక కేరాఫ్ గా నిలుస్తున్నాయన్నారు. అబ్బాయిపాలెం, గాలివారి గూడెం పంచాయతీల పరిధిలో గత నాలుగేళ్లలో చేసిన అభివృద్దిని, అందించి పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఎంఆర్ఎఫ్ వంటి సంక్షేమాలను ప్రజలకు గుర్తు చేశారు. డోర్నకల్ నియోజకవర్గంలో తాను చేసిన సేవ మరే నాయకుడు చేయలేదన్నారు. ప్రజలకు పెద్ద అండగా ఉంటూ అనునిత్యం వారిక కష్టాలను తీరుస్తున్నానన్నారు. గ్రామాలకు వస్తున్న ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పూల మాలలు డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, ఆయూబ్ పాషా, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, మాజీ జడ్పీటీసీ బాల్నే మాణిక్యం, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, అబ్బాయిపాలెం సర్పంచ్ జినక మణి ఇద్దయ్య, గాలివారిగూడెం సర్పంచ్ ఎడెల్లి రామయ్య, పీడీ జిల్లా అధికారి సన్యాసయ్య, బీఆర్ఎస్ గాలివారిగూడెం మహిళా అధ్యక్షురాలు నారెడ్డి కవిత, అబ్బాయిపాలెం పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, గాలివారిగూడెం పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ఎంపీడీవఓ కేలోత్ ధన్సింగ్, విద్యుత్ ఏఈ పావని, బీఆర్ఎస్ నాయకులు పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.



# మూలమర్రితండా జీపీకి తాళం

- సర్పంచ్ కుమారుడి ఆగడాలపై ప్రజల ఆగ్రహం
- తండా అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని మండిపాటు
- సీసీ రోడ్లకు తీర్మానం ఇవ్వకుండా ఇబ్బంది : న్యాయం చేయాలని నిరసన



**మరిపెడ, జూన్ 19(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూల మర్రితండా గ్రామపంచాయతీకి తండా వాసులు సోమవారం తాళం వేశారు. సర్పంచ్ కుమారుడి ఆగడాలు మితిమీరిపోతున్నాయని, తండాలో ఏ పని చేయనివ్వటంలేదని, సీసీలకు వీడీసీ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడంటూ తండాలోని రోడ్డుపై ట్రాక్టర్ అడ్డుగా పెట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గిరిజనుల అభివృద్ధి కోసం తండాలను జీపీలుగా చేసి వాటికి నేరుగా నిధులు అందిస్తున్నారని, కానీ మూలమర్రి తండాను అభివృద్ధి చేయకుండా సర్పంచ్ కుమారుడు అడ్డుపడుతున్నారన్నారు. తండాలో ఏ పని జరగాలన్నా కూడా పంచాయతీ నుంచి క్లీయరెన్స్ ఇవ్వాల్సిం ఉంటుందని, కానీ మంజూరైన రోడ్లకు వీడీసీ ఇవ్వాలని నెలల కొద్ది తిరుగుతున్నా ఇవ్వకుండా సర్పంచ్ కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. ఇదేమిటని ప్రశ్నించగా మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. తండాలో పెద్దమనిషిగా చెలామని అవుతూ అన్ని వ్యవహారాలు చక్కబెడుతున్నాడని, చాపల చెరువులో సైతం అవినీతికి పాల్పడ్డాడని ఆరోపించారు. పక్కనే ఉన్న దారావత్ తండాకు అన్ని పనులు చేసుకుంటూ మా తండాకు అన్యాయం చేస్తున్నాడని, ఇలాగైతే తండాలో ఉండలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో భూక్య రఘు, భూక్య మంచ్యా, తేజావత్ సక్రాం, వాంకుడోత్ బాలాజీ, భూక్య వాల్యా, వాసు, రాములు, శంకర్, భూక్య నీల, తదితరులున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చెక్కుల అందజేత



**తొర్రూర్, జూన్ 19 (మనం న్యూస్) :** ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాల సమున్నతికి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా ఎస్సీలలోని పేద రైతులు వ్యవసాయ భూములు అభివృద్ధి మైనర్ ఇరిగేషన్ విద్యుత్ లైన్లు కనెక్షన్ల ఏర్పాటుకు కార్పొరేషన్ ద్వారా నేరుగా రుణాలు పొందవచ్చు అన్నారు. బ్యాంకుల సహకారంతో ట్రాక్టర్లు సరుకు రవాణా కోసం నాలుగు చక్రాల వాహనాలు క్యాబ్లు ఆటోలు మినీ డైరీ కింద గేదెలు ఆవులు కొనుగోలుకు కార్పొరేషన్ నుండి ఇవి మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు దొంగరి శంకర్, జై సింగ్ నాయక్. తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన సర్పంచ్ రావుల విజిత



**కేసముద్రం, జూన్ 19( మనం న్యూస్ ):** మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా ఆవరణలో సోమవారం రోజున దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. చెట్లు అనేది మానవ మనుగడకు చాలా ముఖ్యమైనది కావున ప్రతి ఒక్కరు కూడా చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలియజేసినారు. రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి మాట్లాడుతూ అడవులు అంతరించి పోవడం ద్వారా వాతావరణ కాలుష్యం ఏర్పడి వర్షాలు పడే అవకాశాలు తక్కువ అని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జాఫర్,రెడ్ క్రాస్ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు గొర్రె వెంకన్న, ఏఎన్ఎం లు స్వర్ణలత, శ్రీలత,వార్డు సభ్యులు, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ గొడిశాల అనిల్, వివోఏ లు మెంచు పద్మా, తీగల సునీత, అంగన్వాడి టీచర్ కందుకూరి కొండలమ్మ, డ్వాక్రా గ్రూప్ మహిళలు, ఉపాధి హామీ కూలీలు, కండే బిక్షపతి, కాలేరు గోపయ్య,గోడిశాల సైదులు, కండె ముత్తయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెట్లే మనకు జీవనాధారం

### ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి



**పెద్దవంగర, జూన్ 19, (మనం న్యూస్) :** ప్రతీ ఒక్క జీవికి చెట్లే జీవనాధారం అని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి లు అన్నారు, సోమవారం రోజున మండలంలో చిట్యాల గ్రామంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాసరెడ్డి తో కలిసి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి మొక్కలు నాటారు, పెద్దవంగర మండల కేంద్రంలో హరితోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి రామచంద్రయ్య శర్మతో కలిసి జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ పల్లె ప్రకృతి వనం మరియు నర్సరీలలో మొక్కలను నాటారు, ఈ సందర్భంగా ఎంపీపీ జడ్పిటిసి మాట్లాడుతూ పల్లెలన్నీ పచ్చదనంతో హరితవనాలను సంతరించుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని జెడ్పిటిసి అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ఎంపిటిసి ఎదునూరి శ్రీనివాస్, వార్డు సభ్యులు కోణం రమేష్, భవాని, ప్రధానోపాధ్యాయులు అల్లందాస్ బిక్షపతి, ఉపాధ్యాయులు వెంకన్న, నరేష్, ఎస్ఎంసి చైర్మన్ శ్రీశైలం, సమ్మయ్య, ఈసీ సురేష్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, రాజు, అశోక్, సిసి సుధాకర్, ఫీల్ అసిస్టెంట్ ఆకారం మహేష్, సిఏలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆకు పచ్చని తెలంగాణే లక్ష్యం

### – మరిపెడ మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి

**మరిపెడ, జూన్ 19(మనం న్యూస్):** ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించ డమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేపట్టిన కార్యక్రమమే హరితహారమని మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితోత్సవం సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలో పాలకవర్గంతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ హరితహారం నేడు దేశానికి ఒక రోల్ మాడల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి భద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, బోడ పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, హతిరాం, ఎడెల్లి పరశురాములు, బయ్య భిక్షం, గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి, కౌసళ్య గణేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా పరిశీలన పటిష్టంగా ఉండాలి : కలెక్టర్



**మహబూబాబాద్, జూన్ 19 (మనం ప్రతినిధి):** ఓటరు జాబితా పరిశీలన లో వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.సోమవారం ఐడిఓసీలోని కలెక్టర్ సమావేశ ఓటరు జాబితా రూప కల్పన, పోలింగ్ కేంద్రాల వివరాలను ఆర్డీవోలతో తాసిల్దార్లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా పరిశీలనలో వాస్తవాలను ధ్రువీకరించేందుకు పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు ఒక ఇంటిలో ఆరుగురు ఓటర్లు ఉంటే తప్పనిసరిగా పరిశీలన చేపట్టాలన్నారు.18 సంవత్సరంలో దాటి ఉన్న పీడబ్ల్యూడి ఓటర్లను ఫామ్ 8 ద్వారా గుర్తించాలన్నారు ఓటర్ జాబితాలో మృతి చెందిన ఓటర్లను ధ్రువీకరణ పత్రముల ఆధారంగానే తొలగించాలని అదేవిధంగా వలస వెళ్లిన వారిలో శాశ్వతంగా వెళ్లిపోయిన వారిని మాత్రమే గుర్తించి ఓటర్ల జాబితా నుండి తొలగించాలన్నారు.దివ్యాంగుల ఓటరు గుర్తించేందుకు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎంపీడీవో దివ్యాంగుల అసోసియేషన్స్ ఎన్జీవోల సహకారంతో నివేదికను సరి చేయాలన్నారు.జిల్లాలోని అన్ని జిపి లలో పోలింగ్ కేంద్రాలు తప్పనిసరిగా ఉండాలని రెండు కిలోమీటర్ల పైగా దూరం ఉన్న కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాలకు రాంపులు ఏర్పాటు చేయించాలని లైటింగ్ లేనివి గుర్తించాలని అదేవిధంగా మొదటి అంతస్తులో ఉండరాదని పలు అంశాలను వివరించారు అద్దె ఇళ్లల్లో ఉన్న గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయరాదన్నారు ప్రతి మండలం పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ తప్పనిసరిగా రూపొందించి అందజేయాలన్నారు.టోల్ ఫ్రీ నెంబర్ 08719–241950, 18005991950 లకు ఫోన్ చేసి సమస్యలను తెలపాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు కొమరయ్య, రమేష్ 18మండలాల తాసిల్దార్లు, ఎన్నికల విభాగం తాసిల్దార్ రాఘవరెడ్డి సిబ్బంది రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చి తప్పిన ఎమ్మెల్యేలకు ఓటమి తప్పదు

### ప్రజా ప్రతినిధులను గ్రామాల్లో ప్రతిఘటిస్తాం
### సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి




**గార్ల జూన్ 19(మనం న్యూస్):** రామాపురం పాకాల ఏటిపై హై లెవల్ వంతెన నిర్మాణం చేపడ తామని చెప్పి ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన కోరం కనకయ్య, బాణోత్ హరిప్రియలు గెలిచిన తరువాత ఆ ఊసే మరచి ఏమాత్రం ప్రయత్నం చేయకుండా 24 గ్రామాల ప్రజలను మోసం చేసారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గ్రామాల్లోకి రనివ్వమని,వారిని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్తామని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వైస్ ఎంపీపీ కట్టె బోయిన.శ్రీనివాస్ హెచ్చరించారు.సోమవారంనాడురాంపురం పాకాల యేటి హై లెవల్ వంతెన నిర్మించాలని మద్దివంచ నుండి పాకాల యేటి వరకు సీపీఐ పార్టీ ఆద్వర్యంలో పాదయాత్ర నిర్వహించి పాకాల ఎటి వద్ద మహాధర్నా నిర్వహించి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ పాదయాత్రను సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారది జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రలో కట్టెభోయిన శ్రీనివాస్,జంపాల వెంకన్న,రాగం రమేష్, కృష్ణ మూర్తి,దూపాటీ జనార్దన్,దారావత్ వీరన్న,మాగం లోకేష్,సింగు రమేష్,దార్ల నాగేష్,నాగరాజు,ఇరుగు వెంకటేష్,మాగం రంగయ్య, అమృతమ్మ, వెంకటనర్సమ్మ, బాలమ్మ, ముంగి బాగ్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**తొర్రూరు, జూన్ 19 (మనం న్యూస్):** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రాహుల్ యువసేన మండల అధ్యక్షుడు రాయిపెల్లి రాజు ఆధ్వర్యంలో ఎఐసిసి అగ్ర నేత, రాబోయే రోజుల్లో కాబోయే భారత ప్రధాని రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అంతరం టపాసులు కాల్చి కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అనుమండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశములో విద్వేషపూరిత వాతావరణ ఉన్న సందర్భంగా దేశం లో అన్ని మతాలు, అన్ని వర్గాలను ఒకే తాటిపైకి తెచ్చి దేశాన్ని ముందుకు నడిపించడం కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తూ అన్ని వర్గాల బాధలను తెలుసుకుంటూ యాత్ర చేయడం జరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తేవడానికి ఆయన చేసిన కృషి ఫలితమే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. దృఢ సంకల్పం కలిగిన రాహుల్ గాంధీ రాబోయే భారత ప్రధాని అని,అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము,నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్,తూనం శ్రావణ్ కుమార్, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, సుంచు సంతోష్, మొగుళ్ల లింగన్న గౌడ్, బోలగాని శ్రీనివాస్, భూపతి క్రాంతి, రాజేష్ యాదవ్, వీరమ్మనేని రాజు, అన్వేష్ గౌడ్ పంజాల మురళి గౌడ్, సురేష్, యాకయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## రామాలయం ముఖ్య అర్చకులు మృతి



**భద్రాచలం,జూన్ 19( మనం న్యూస్) :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ముఖ్య అర్చకులు పొడిచేటి గోపాల కృష్ణమాచార్యులు సోమవారం సాయంత్రం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది. రామాలయంలో విధులు నిర్వహించే అర్చకుని మృతికి పట్టణంలోని ప్రముఖులు, ఆలయ సిబ్బంది, వైదిక కమిటీ సంతాపం వ్యక్తం చేశారు.

## అడపాల ఆశయ సాధనకు ఉద్యమించాలి

### సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, జూన్ 19(మనం న్యూస్) :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, పార్టీ మాజీ మండల కార్యదర్శి అడపాల కోటేశ్వరరావు ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలని పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అమ్మగూడెం గ్రామంలో అడపాల కోటేశ్వరరావు 15వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని పార్టీ మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటేశ్వరరావు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. పార్టీ మండల కార్యదర్శిగా మండలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. గ్రామ సర్పంచిగా ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ ప్రజా సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపిని చిత్తుగా ఓడించేందుకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, డేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అడపాల రమణ, గ్రామ సర్పంచ్ గండు సతీష్, వాసంశెట్టి నరసయ్య, అడపాల సత్యనారాయణ, వాసంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, జూన్ 19(మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ అయిపోయిన అనంతరం నేలకొండపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ బీసీ బంధు కోసం జారీ చేసే కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని కోరారు. పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సౌకర్యం కొరకు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మరో వారం రోజుల్లో స్టీల్ ప్లేటు గ్లాసు సుమారు 22,000 మందికి 70 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి ఉచితంగా అందిస్తామని వారు తెలిపారు

## మున్నూరు కాపులకు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కి వినతిపత్రం అందచేత



**నేలకొండపల్లి, జూన్ 19(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపులకు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాలేరు ఎంఎల్ఏకు పాలేరు నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మారిశెట్టి వెంకటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, కూసుమంచి మండల అధ్యక్షుడు పువ్వాల్ల అజయ్ బాబు, తిరుమలాయపాలెం మండలం కార్యదర్శి కొలిశెట్టి బిక్షమయ్య, నేలకొండపల్లి గ్రామ అధ్యక్షుడు సాగి నగేష్, చిట్టెంశెట్టి ధనమూర్తి,మట్టా శ్రీకాంత్, డేగల నరసింహారావు,వేనేపల్లి హనుమంతరావు, డేగల హరిప్రసాద్,వాసంశెట్టి ఉపేందర్, గడిపల్లి గంగాధర్, చిట్టెంశెట్టి ఉదయ్ భాస్కర్, మంకెనపల్లి రాము,బుక్కా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో రైతాంగం సమస్యలన్నీ ప్రభుత్వం పరిష్కరించాలి

### అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం( ఏఐపీకేఎస్ ) డిమాండ్



**నేలకొండపల్లి, జూన్ 19(మనం న్యూస్) :** ఖరీఫ్ సీజన్లో కౌలు రైతులతో సహా రైతాంగానికి అవసరమైన వడ్డీ లేకుండా రుణాలు,విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు,పరికరాలు ఉచితంగా సకాలంలో అందించాలని సోమవారం నేలకొండపల్లి మండల తాహ సిల్దారుకు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏ ఐ పి కె ఎం ఎస్ )ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివైపుల్లయ్య మాట్లాడుతూ, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ సౌకర్యం,సబ్సిడీలు ఒక హక్కుగా ప్రభుత్వం గుర్తించాలని రాష్ట్రంలో రుణమాఫీని ఒకేసారి చేయాలని,వడ్డీ లేని కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలన్నింటికీ కనీసం మద్దతుధరలు స్వామినాథన్ సిఫారసు ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రాతిపదిక నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమగ్ర పంటల భీమా పంటలన్నింటికీ వర్తింప చేయాలని నష్టం ఎంత జరిగినా రైతుకు చెల్లించాలని ఇప్పుడున్న ఆటంకకరమైన నిబంధనలు మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. నకిలీ విత్తన వ్యాపారపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పోడు సాగుదారులందరికి హక్కులు కల్పించి రైతుబంధు ఇవ్వాలని, రవి సీజన్లో నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు వరి మరియు ఇతర పంటలకు పండ్ల తోటలకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని వ్యవసాయ మార్కెట్లలో సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగడికత్తుల రామదాసు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నేలకొండపల్లి ముదిగొండ సంయుక్త మండల కార్యదర్శి చిర్రా బిక్షం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పగిడి కత్తుల నాగేశ్వరరావు,ప్రగతిశీల యువజన సంఘం నేలకొండపల్లి మండల కార్యదర్శి గాదె నరసింహారావు, నాయకులు గుడెల్లి సత్తి తదితరులు పాల్గొన్నారు.

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వెజిటేరియన్ 2కె రన్




**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్) :** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 'శాకాహారం యోగా కి మొదటి మెట్టు' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా శాకాహారిగా మారాలన్న సంకల్పంతో నేషనల్ వెజిటేరియన్ మూవ్మెంట్ పిఎస్ఎస్ఎం సంయుక్త నిర్వహణలో వివిధ స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో ఖమ్మం పట్టణంలో మొట్ట మొదటి వెజిటేరియన్ 2ఓ రన్ ని నిర్వహిస్తున్నారు . సర్దార్ పటేల్ స్టేడియం. నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ ఉచితంగా టీ షర్ట్స్, అల్పాహారాన్ని ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అడిషనల్ ఏసీపి బోస్ పాల్గొననున్నట్లు ఆర్గనైజర్స్ తెలియ చేశారు . ఈ సందర్భంగా నేషనల్ వెజిటేరియన్ మూవ్మెంట్ వ్యవస్థాపకులు ఆచార్య శ్రీనివాస్ మాట్లాడుతూ 'మాంసాహారం మనిషి ఆహారం కాదని శాకాహారం మాత్రమే మానవుల ఆహారమని , సకల రోగాలకు , సకల ప్రకృతి వైపరిత్యాలకు జంతు హింసే కారణమని , మాంసాహారం మనిషిని మానసికంగా ప్రభావితం చేసి హింసకు దారితీస్తుందని కనుక అందరూ తక్షణమే శాకాహరిలుగా మారాలని అలాగే ఈ వెజిటేరియన్ 2ఓ రన్ లో అందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు . ఈ కార్యక్రమంలో దివ్య శ్రీనివాస్ , వెంకన్న , కోటేశ్వరరావు , సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కడవెండి వేణుగోపాల్ , రాజశేఖర్ పాల్గొన్నారు .

## వీధి వ్యాపారులకు గొడుగులు , పేద విద్యార్థులకు స్కాలర్షిప్పులు అందజేత




**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్) :** సువిధ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 9 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కిశోరా చారి మాట్లాడుతూ 2014 నుంచి మాతో ప్రయాణించే క్లైంట్లు కస్టమర్లకు వర్క్ చేసే స్టాఫ్ కు సర్వీసెస్ అందించే ప్రొవైడర్లకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ వార్షికోత్సవ సందర్భంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మోక్షిత హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా వీధి వ్యాపారులకు ప్రస్తుత ఎండలకు తట్టుకునే విధంగా గొడుగులను అందించారు . అలాగే పేద విద్యార్థులకు స్కాలర్షిప్ప ఇవ్వడం జరిగినది పేర్కొన్నారు . అంతేకాకుండా సువిధ కమ్యూనికేషన్స్ తరపున విద్యార్థిని , విద్యార్థులకు మరియు వికలాంగులకు వైట్ రేషన్ కార్డ్ హోల్డర్లకు ఉచిత సిమ్ కార్డులు మరియు 300 రూపాయలు విలువచేసే నెల రోజులపాటు రీఛార్జను ఉచితంగా స్వచ్ఛందంగా అందిస్తున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కిశోరా చారి , డైరెక్టర్లు స్నేహ , మేనేజర్లు లగడపాటి రాజేష్ , సుంకర , వీరేందర్ , రామడుగు , క్రాంతి , సాధన , భాను , కుమార్ , సురేష్ , ఉత్తేజ్ , సందీప్ , సురేందర్ , మణికంఠ తదితరులు పాల్గొన్నారు .

## సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ కు శుభాకాంక్షలు



**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్) :** సుడా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి మూడు సంవత్సరాలు ఐన సందర్భంగా ఖమ్మం నగరంలో స్థానిక బైపాస్ రోడ్డు నందు దోరేపల్లి ఫంక్షన్ హాల్ లో జరిగినసభలో బి.ఆర్.టి.యు. రాష్ట్ర కార్యదర్శి , టాటూ జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు పాషా ,టాటూ నగర కమిటీ సభ్యులు జానీ మియా , సలీం , స్వామి పాల్గొన్నారు .

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా లింగనబోయిన పుల్లారావు



**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్) :** హైదరాబాదులోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ను సోమవారం నాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి , ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ లు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా లింగనబోయిన పుల్లారావు నియమిస్తూ నియామక పత్రాన్ని ఆర్.కృష్ణయ్య చేతుల మీదగా అందించారు . పుల్లారావు గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంఘం లో చురుగ్గా పనిచేస్తూ కల్లూరు మండల అధ్యక్షులుగా సంఘ నిర్మాణానికి కృషి చేశారని అభినందించారు . ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు పూర్తి చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు . నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి కి , ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఖమ్మం క్రైమ్, జూన్ 19(మనం న్యూస్) :** ఆదివారం సాయంత్రం కెఎం నెం.484/25-23 దగ్గర ఒక గుర్తు తెలియని వ్యక్తి(40) వ్యక్తి 12651- తమిళనాడు ఎక్స్ ప్రెస్ ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద లూప్ లైన్ లో నెమ్మదిగా వెళ్లుచుండగా మృతుడు జనరల్ బోగి నుండి కిందకి దూకినాడు. దీని వల్ల తలకు బలమైన గాయాలై తల పగిలి మరణించినాడు. మృతదేహాన్ని 'అన్నం ఫౌండేషన్' - అన్నం శ్రీనివాసరావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. ఖమ్మం జిపిఆర్ ఎస్ఐ పి.భాస్కర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9493218856, 8712658589 నెంబర్లకు సమాచారం అందచేయాలని కోరారు.

## గ్రామకంతం భూమి కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆందోళన



**తిరుమలాయపాలెం, జూన్ 19 (మనం న్యూస్) :** కాకరవాయి గ్రామకంతం భూమి కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కంఠం భూమి వద్ద, గ్రామ పంచాయితీ ఆఫీస్ వద్ద ఆందోళన చేశారు. అనంతరం గ్రామ సెక్రటరీకి ప్రతినిధి బృందం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి చిన్న శివయ్య మాట్లాడుతూ,కాకరవాయిలో ప్రభాకర్ సెంటర్ అంగన్వాడి ప్రక్కన ఉన్న (సూర్యాపేట రోడ్డు) గ్రామ కంఠం భూమిని పెరుగు సోమయ్య, పెరుగు వీరయ్య ముగ్గురు అన్నదమ్ములు కలిసి , గుండెపుడికి చెందిన గడ్డం కుమార్ కు 10 లక్షల రూపాయలకు అక్రమంగా అమ్మటం జరిగిందని, ఈ అవినీతికి పాల్పడిన వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతిపై గతంలో అనేకసార్లు గ్రామపంచాయతీ పాలకవర్గానికి తెలియపరచినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించిన ఫలితంగా గ్రామ కంఠం భూమి కబ్జాకు గురైనదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు వై వీ ఆజాద్, ఊడుగుల మధు, నల్లగట్టు కార్తీక్, మేడి వెంకటేష్, ధర్మపురి గణేష్, ధర్మపురి చంటి, మందుల మధు, పుంగల రవి, నల్లగట్టు మధు, నల్లగట్టు డ్యాని, తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై గర్భిణీలకు అవగాహన



**ఏన్కూరు, జూన్ 19(మనం న్యూస్):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాములు ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై గర్భిణీ స్త్రీలకు సోమవారం అవగాహన కల్పించారు. గర్భిణీల నెలవారి టెస్టుల్లో భాగంగా డాక్టర్ రాములు ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరు టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, టిబి వ్యాధిని భూతద్దంలో చూడకుండా సాధారణ జబ్బుగానే చూడాలని తెలియజేశారు. టీబీ వ్యాధి లక్షణాలను వివరించారు. లక్షణాలు కనిపించినట్లయితే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టిబి వ్యాధికి సంబంధించిన పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితమని తెలిపారు. అలాగే టీబీ వ్యాధిగ్రస్తులకు ఎంపీ బండి పార్థసారథిరెడ్డి హెటిరో ఫౌండేషన్ ద్వారా ప్రతి నెల ఫుడ్ బాస్కెట్ కిట్లను అందిస్తున్నారని అన్నారు.వారి ఫౌండేషన్ కి డాక్టర్ రాములు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీ వ్యాధి నివారణ సూపర్ వైజర్ వై.సురేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాజు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఘనంగా హరితోత్సవం

### తెలంగాణ హరితహారం దేశానికి ఆదర్శం: జడ్పీ చైర్మన్



**మధిర,జూన్19(మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితోత్సవం రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో మధిర మండలం కృష్ణాపురం (మునగాల) గ్రామం లో సర్పంచ్ బుర్రి సునీత అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ తెలంగాణా ఏర్పడిన తరువాత మొక్కలు నాటే కార్యక్రమం హరితహారం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం మొక్కలు నాటించి వాటిని సంరక్షించే కార్యక్రమం చేపట్టిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో విరివిగా వర్షాలు కురుస్తున్నాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎంపీపీ రేగా కాళిక

### మండలంలో ఘనంగా హరితోత్సవం వేడుకలు...



**కరకగూడెం జూన్ 19 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ హరితోత్స కార్యక్రమం ఎంపీడీవో శంకర్ ఎంపిఓ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ రేగా కాళిక పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ సిఎం కేసీఆర్ మానస పుత్రిక తెలంగాణకు హరితహారం అని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛ వాతావరణం అందించేందుకు ప్రతి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీను అన్ని పంచాయతీల కార్యదర్శి సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్




**మధిర,జూన్19(మనం న్యూస్):** మధిర పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ గా ట్రైనీ ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్ సోమవారం బాధితులను స్వీకరించారు. రూర్కెలా ఐఐటి పూర్తి చేసినఅవినాష్ కుమార్ 2016 లో ఐఎఫ్ఎస్ కు సెలెక్ట్ అయి బాధితులను నిర్వహించారు. అనంతరం 2021లో ఐపీఎస్ కు సెలెక్ట్ అయ్యారు. మధిర పోలీస్ స్టేషన్లో ఐపీఎస్ అధికారి మూడు నెలలు ట్రైని ఐపీఎస్ గా అందుబాటులో ఉంటారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ముందుంటానని, మధిర ప్రాంత ప్రజానీకానికి అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈకార్యక్రమంలో సిఐ ఓ మురళి, టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు కూడా లక్ష రూపాయలు ఇవ్వాలి

**పినపాక, జూన్ 19(మనం న్యూస్ ) :** బీసీలకు ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు మున్నూరు కాపులకు ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రాజారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ కి 500 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపుల్లో చాలామంది పేదవారు ఉన్నారని వారికి కూడా లక్ష రూపాయల పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బండి రమణయ్య , గీదా శీను, తదితరులు పాల్గొన్నారు.



## కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

### - టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
### - ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తీలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఎడవల్లి కృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం ఈ కార్యక్రమములో ఎడవల్లి మాట్లాడుతూ,జన నేత రాహుల్ గాంధీ దేశం కోసం దేశ ప్రజల కోసం చేసిన సుదీర్ఘ హాత్ సే హాత్ జోడో పాదయాత్ర దేశ చరిత్రలో మిగిలిపోతుందన్నారు. రాష్ట్రం లో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నాయకత్వంలో అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమనీ అన్నారు. ఈ కార్యక్రమములో:ీ సినియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ఐఎన్ టియుసి జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, నాయకులు జెలిల్, మాజీ యస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గిన్నరపు నాగేందర్, బీసీ సెల్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మిదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పట్టణ మైనార్టీ మహిళ అధ్యక్షురాలు జెరిన, కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి,కలిపాక సత్యనారాయణ, ఐఎన్ టియుసి నాయకులు ఆల్బర్ట్, సైమన్, బొజ్జ వెంకటస్వామి,రామూర్తి,పట్టణ నాయకులు జంపాల సారంగా ఫణి,నాగేశ్వరావు,వెలేటి వెంకటేశ్వర్లు,యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, మొద్దు శ్రీనివాస్,కొమరయ్య,లీగల్ సెల్ నాయకులు అరకల కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిలో మోడీ నెంబర్ వన్

## – కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి సహాయ మంత్రి బిఎల్ వర్మ

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనంప్రతినిధి):** దేశాభివృద్ధిలో మోడీ నెంబర్ వన్ అని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి బిఎల్ వర్మ తెలిపారు. సోమవారం కొత్తగూడెంలోని బిజెపి జిల్లా ప్రధాన కార్యాలయంలో మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనల్లో తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం నిర్వహించిందని, తెలంగాణ నేషనల్ హైవేలు, మెడికల్ కాలేజీలు, విమానాశ్రయాలు, పరిశ్రమలకు వేల కోట్ల రూపాయలు తెలంగాణకు నిధులు విడుదల చేయటం మోడీ ప్రభుత్వంలో జరిగిందన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేసిందన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ రావటం వల్ల తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కెసిఆర్ అవినీతి వల్ల తెలంగాణ అప్పుల పాలు అయిందని, నీళ్లు నిధులు నియాకమాలు తెలంగాణలో అమలు కాలేదని తెలియపరచారు. కొత్తగూడెం అసెంబ్లీ మోర్చాల సంయుక్త సమావేశానికి ఓబీసీ



మోర్చ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, టైకర్ చైర్మన్ బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేరు నాగేశ్వరావు, యువ మోర్చా అధ్యక్షులు జోగు ప్రదీప్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరాం, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్రప్రసాద్, మండల అధ్యక్షులు పైడిపాటి రవీందర్ , ప్రభాకర్ , రాజేష్ నాయక్ , రంజిత్ , రేపాక రమేష్ ,రమాదేవి, వాణి, రవి గౌడ్, మోహన్ రావు, ఉబ్బన పల్లి వినీల్ కుమార్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

## – జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె బసవయ్య

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనం ప్రతినిధి) :** సింగరేణి కాలరీస్ కంపెనీ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో జూన్ 21 వ తేదిన హెడ్ ఆఫీస్ లో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె బసవయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్



లాన్, స్టేజ్ మరియు ప్రాంగణం పరిశీలించారు. సంస్థ డైరెక్టర్లు ఎన్. బలరాం, డి సత్యనారాయణ రావు, ఎన్వికే శ్రీనివాస్, జి వేంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరౌతారని తెలిపారు. ఈ సంవత్సరం యోగా దినోత్సవాన్ని ఉత్సాహంగా హెడ్ ఆఫీస్ లాన్ లో సాయంత్రం 4 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో నిష్ణాతులైన యోగా గురువులచే యోగా అభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత సెక్యూరిటి, సివిల్, ఎలెక్ట్రికల్, మెడికల్, ట్రాన్స్ పోర్ట్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ లు కె శ్రీనివాస రావు, డివైపిఎం లు గట్టు స్వామి, శివ కుమార్, డివైఎస్ఈ సివిల్ రవి కుమార్, పిఏ వరప్రసాద్, స్పొరట్స్ సుపర్వైసర్లు సుందర్ రాజ్, ఎంసి పాస్నెట్ తదీతరులు పాల్గొన్నారు

# అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితహారం

## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతః రేగా కాంతారావు

**మణుగూరు, జూన్ 19 మనం న్యూస్) :** మణుగూరు మండలం లోని రథం గుట్ట అర్బన్ పార్క్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం అటవీ శాఖ వారి బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం అనే గొప్ప చేపట్టి ఆకుపచ్చ తెలంగాణగా మార్చారని అన్నారు.. పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఎఫ్డిఓ సయ్యద్ ముక్సుద్ మోహివుద్దీన్, ఎఫ్ ఆర్ ఓ ద్వాలియా, బయ్యారంఎఫ్ఆర్ఓ తేజస్విని, డిఆర్ఓ అరుణ, ఎఫ్ ఎస్ ఓ నాగరాజ్, ఎఫ్ ఎస్ ఓ గోవింద్, ఎఫ్ డి ఓ రేంజర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు






# అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితహారం

**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమానికి చర్ల మండల తహసీల్దార్ భరణి బాబు, సీఐ అశోక్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఉపేందర్ ముఖ్యఅతిథిగా



హాజరై పలు రకాల మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ప్రతి ఒక్కరు ఇంటి ముందు మొక్కలు నాటినట్లయితే గ్రామం పూర్తిగా పచ్చదనంతో నిండి పోతుందని దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని కోరారు. మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ప్రాముఖ్యమైనవని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు పి.సంతోష్ కుమార్, ఇర్పా బాలకృష్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కె.శ్రీరాములు,టి. లక్ష్మణ్ ప్రసాద్, టి. నాగేశ్వరరావు, బి శంకర్, బి రవీందర్, ఎమ్.రామకృష్ణ, డి.బాలాజీ కె భద్రమ్మ, రమావతి, బి.భవాని, బి రమావతి, ఇ.పార్వతి అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదవ రోజు కాంగ్రెస్ ఆత్మీయ యాత్ర

## ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి : బట్ట విజయ్ గాంధీ

**ఆళ్లపల్లి, జూన్ 19 (మనం న్యూస్):** ఊరు ఊరు – పల్లె పల్లెలో కాంగ్రెస్ ఆత్మీయ యాత్రలో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య అధ్యక్షతన బట్ట విజయ్ గాంధీ సోమవారం మండలంలో పర్యటించారు. రాయపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి దర్శించుకొని అనంతరం రాయపాడు, అనంతోగు, ఆళ్లపల్లి ,మర్కోడు, గ్రామాలలో కార్యకర్తలతో సమావేశమయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 సంవత్సరాలు అవుతున్నప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఎటువంటి మేలు చేయలేదని, ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు, రాబోయే ఎన్నికలలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వచ్చిన వెంటనే అమరవీరుల ఉద్యమకారుల త్యాగాలకు గుర్తింపు, పారదర్శక ప్రభుత్వ ఉద్యోగ నియమహాలు, నిరుద్యోగ నిర్మూలన, ఫీజు రియంబర్స్మెంట్, మెరుగైన ఉన్నత విద్య, యువ మహిళా సాధికారత, వంటి అమలు చేయబోయే పథకాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు, ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుల పనిచేయాలని అన్నారు, అనంతరం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కార్యకర్తల నడుమ కేకు కట్ చేసి



తమ ప్రియతమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, ఆళ్లపల్లి మండల అధ్యక్షుడు పాయం రామనరసయ్య, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు పడిగ సమ్మయ్య, జిల్లా నాయకులు ముత్తయ్య, రాయపాడు సర్పంచ్ ఊకే ఈశ్వరి, అనంతోగు సర్పంచ్ గలిగా సమ్మక్క, బీసీ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి చిరంజీవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నులకతాటి శ్రీను, మండల నాయకులు ఇర్ప నాగేష్, పరమ రమేష్, చారి ,యువజన నాయకులు వెంకటేష్, సోషల్ మీడియా సభ్యులు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుధ్ఘాతానికి పూరిల్లు దగ్ధం

## నిరాశ్రయులైన పేద కుటుంబం..

**కరకగూడెం, జూన్ 19 (మనం న్యూస్):** కరకగూడెం మండలం లోని వట్టం వారి గుంపు గ్రామపంచాయతీలో గల ఎస్సీ కాలనీ లో మధ్యాహ్న సమయంలో బోడ రాము తండ్రి నారాయణ (లేటు) విద్యుత్ ఘాతానికి పూరిల్లు పూర్తిగా దగ్ధం అం ఖపోం ఖంది. సంఘటన స్థలానికి చేరుకున్న రెవిన్యూ



అధికారులు, పంచాయతీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాయం నరసింహారావు, ఆర్ఐ రాజు పరిశీలించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... రాము ఇంట్లో నిద్రిస్తూ ఉండగా విద్యుత్ ఘాతం తగిలి నిప్పులు రాలి ఇల్లు కాలిపోతుండగా చుట్టుపక్కల వారు చూసి ఇంట్లో నిద్రిస్తున్న రాముని బయటకు తీసుకువచ్చారు. ప్రజలు మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. ఇంట్లో ఉన్న అన్ని సామాన్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. కట్టుబట్టలు తప్ప ఏమి మిగలలేదని బోడ రాము దంపతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇంట్లో పదివేల రూపాయలు నగదు ఉండగా టీవీ కూలర్ బీరువా వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమైందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అరేం సాంబ, ఉప సర్పంచ్ ఎర్ర శైలజ, పాల్గొన్నారు.

# తపాలా శాఖ ఆధ్వర్యంలో 22 న మెగా మేళా

## – 399 కే 10 లక్షల ప్రమాద బీమా

**పినపాక, జూన్ 19(మనం న్యూస్ ):** తపాలా శాఖ ఆధ్వర్యంలో కేవలం 399 రూపాయలకే 10 లక్షల బీమా సౌకర్యంతో పాటు పలు సేవలు అందుబాటులో ఉన్నాయని మణుగూరు సబ్ డివిజన్ పోస్టల్ మెయిల్ ఓవర్సీల్ సుధీర్, సత్యనారాయణ అన్నారు. సోమవారం ఈ బయ్యారం బ్రాంచ్ పోస్ట్ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఈ. బయ్యారం బ్రాంచి పోస్ట్ ఆఫీస్ పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుండి బయ్యారం పంచాయతీ ఆఫీస్ దగ్గర పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మెగా మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు .కేవలం 399 రూపాయలకే 10 లక్షల బీమా సౌకర్యం అందిస్తున్నామని ఈ అవకాశాన్ని బయ్యారం , పాత రెడ్డిపాలెం చింతల బయ్యారం, ఏల్చిరెడ్డిపల్లి గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు కూడా వినియోగించుకోగలరని కోరారు. ఈ యొక్క పాలసీలో ఏడాదికి ప్రమాదశాత్తు మరణం సంభవిస్తే కుటుంబానికి 10 లక్షల కవరేజ్ ఉంటుందని దాడితోపాటు ప్రమాదం జరుగుతే వైద్య ఖర్చుల నిమిత్తం గరిష్టంగా 60వేలు, శాశ్వత పాక్షిక వైకల్యం సంభవిస్తే పది లక్షల వరకు కవరేజ్ ఉంటుందన్నారు. ప్రమాదం జరిగినాక కుటుంబ రవాణా ఖర్చుల నిమిత్తం 25 వేల నగదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉంటే రోజుకి 1 వేయి రూపాయలు చొప్పున పోస్టల్ డిపార్ట్మెంట్ చెల్లిస్తుందన్నారు. మండల ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని మీ దగ్గర్లో ఉన్న పోస్ట్ ఆఫీస్ ని సంప్రదించాలని కోరారు. అదేవిధంగా ఒకరోజు క్యాంపు సందర్భంగా ఈ. బయ్యారం పంచాయతీ ఆఫీసులో ఉదయం 9 గంటల నుండి పోస్టల్ అందుబాటులో ఉండి ఈ ఇన్సూరెన్స్ లు చేస్తారన్నారు. ఈ సమావేశంలో దీక్షితులు, శ్రీరామ్ శ్రీనివాసరావు, పెద్దాచారి, బలరామ రావు, విజయ్, పాల్గొన్నారు

# సింగరేణి హరితహారంలో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్లు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించే హరిత హరం కార్యక్రమములో భాగంగా సోమవారం కొత్తగూడెం ఏరియా జికెఓసి ఏకొ పార్క్ నందు డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కే శ్రీనివాస్, డైరక్టర్ పి అండ్ పి జి వేంకటేశ్వర రెడ్డి హరితాహారం లో పాల్గొని మొక్కలను నాటారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ హరితహరం లో భాగంగా సోమవారం ఇక్కడ మొక్కలను నాటినట్లు తెలిపారు. ఇల్లందు ఏరియా నుండి బదిలీపై కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులలో చేరిన షాలెమ్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సింగరేణి ఆపరేసన్స్ కొత్తగూడెం ఏరియా లో జిఎం గా విధులలో చేరిన షాలెమ్ రాజు , ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.రఘురామి రెడ్డి, జికెఓసి పిఓ శ్రీరమేశ్, ఏఎస్ఓ ఎం.వేంకటేశ్వర రావు, జికెఓసి మేనేజర్ ఎస్ఎస్ఆర్ మురళి, డిజిఎం ఫారెస్ట్ హరినారాయణ, , మేనేజర్ ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, టిబిజికేఎస్ 11 మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, జికేఓసి ఓసిణ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా జిఎంగా విధులలో చేరిన షాలెమ్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనంప్రతినిధి) :** ఇల్లందు ఏరియా జిఎం గా పని చేస్తున్న ఎం.షాలెమ్ రాజు బదిలీ పై కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా సోమవారం విధులలో చేరారు. ఈ సంధర్భంగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనుల మరియు డిపార్ట్మెంట్ల అధిపతులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు జిఎం కార్యలయంలోని జిఎం చాంబర్ నందు ఎం షాలెమ్ రాజుకు పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. జిఎం అందరి పరస్పర సహకారం నిజాయితీ గా పనిచేస్తూ సమిష్టి కృషితో గతంలో మాదిరిగా కొనసాగిస్తూ మరింత సహకారంతో మనకు నిర్దేశించిన లక్ష్యాలతో ఉత్పత్తి,రవాణా సాధించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా విధులలో చేరిన జిఎం ఎం.షాలెమ్ రాజుతో పాటు ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.రఘు రామి రెడ్డి, పిఓ శ్రీరమేష్, డిజిఎం లు యోహన్, టి.రాజ శేఖర్, వి.వెంకటేశ్వర్లు, సదానందం, ఏఎస్ఓ ఎం.వేంకటేశ్వర రావు, ఎస్ఈ(పర్చేస్)బి.మాధవ్, ఐటిన మేనేజర్ శేషశ్రీ, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు,సీనియర్ ఎస్టేట్స్ అధికారి తౌర్య, సీనియర్ పిఓ సుధాకర్, 11 మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ జిఎం కార్యాలయ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# నాయకన్‌గూడెంలో సంపదవనం

## మొక్కలు నాటిన కలెక్టర్ విపి గౌతమ్



**కూసుమంచి, జూన్ 19(మనం న్యూస్) :** నీటిపారుదల శాఖ భూముల పరిరక్షణకు, గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులకుగాను సంపద వనాలు ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం పురస్కరించుకుని కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ఏర్పాటుచేసిన సంపదవనంలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో సంపద వనాల ఏర్పాటు క్రింద నీటిపారుదల శాఖ భూములను గుర్తించి, అట్టి భూములలో కలప, పండ్ల మొక్కలు నాటుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇట్టి కలప, పండ్లనిచ్చే మొక్కలతో ఆయా గ్రామపంచాయితీలకు ఆదాయం చేకూరుతుందన్నారు. జిల్లాలో 13 బ్లాకులు, మొత్తం 15 ఎకరాల నీటిపారుదల శాఖ భూములను గుర్తించినట్లు, ఇట్టి భూముల్లో 6 వేల కలప, పండ్లనిచ్చే మొక్కలు నాటనున్నట్లు ఆయన అన్నారు. ఈ 13 బ్లాకుల్లో, కూసుమంచి మండలంలో 3, ఏన్కూరు లో 3, కల్లూరు లో 2, వేంసూరు లో 2, కొణిజేర్ల మండలంలో 3 బ్లాకులు ఉన్నట్లు ఆయన తెలిపారు. నాయకన్ గూడెం లో ఏర్పాటుచేసిన సంపదవనంలో 350 కలప, పండ్ల నిచ్చే మొక్కలు సోమవారం నాటినట్లు ఆయన అన్నారు. సంపదవనాల్లో నాటిన మొక్కలు పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, నాటిన అన్ని మొక్కలు మనుగడ చెందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యాచందన, ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, అదనపు ఇజిఎస్ పిడి శిరీష, నాయకన్ గూడెం సర్పంచ్ కాసాని సైదులు గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలు



**మణుగూరు జూన్ 19 (మనం న్యూస్):** మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆద్వర్యంలో రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక పూల మార్కెట్ వద్ద రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... దేశంలో బడుగు బలహీన వర్గాలు వారి జీవితాల్లో వెలుగుల నింపేందుకు బీజేపీ మతతత్వ రాజకీయాలకు దేశంలో అలుముకున్న చీకట్లను చీల్చుకుంటూ ప్రేమ అనే ఆయుధం ద్వారా భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు కదిలిన నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. భవిష్యత్ లో వారు ప్రధాన మంత్రి అయితే ప్రజలందరికీ మేలు జరుగుతుంది అని వారి కుటుంబమే త్యాగాల పునాదుల మీద ఇతరుల జీవితాలకు వెలుగులు నింపుతూ వారు కరిగిపోతూ ఇతరుల జీవితాలకు వెలుగులో నింపుతున్న వారికి ఈ దేశం అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలమూరు రాజు, బానోతు లక్ష్మణ్ నాయక్, కుర్రి చలపతి, ఐ ఎన్ టీ యూ సీ జాన్, బూర్గుల నర్సయ్య, పుట్టి నారాయణ, జానపాటి వేణు, భోగినేని వరలక్ష్మి, ఆరిఫ్ పాష, పగిల్ల సతీష్, కుర్రం వీరన్న, కుర్రం రవి, మున్నా, భద్రం, సూరయ్యా, రామి రెడ్డి, ఎం కే ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి మరణానికి కారకులైన కుమారులకు జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనంప్రతినిధి):** తల్లి మరణానికి కారకులైన నలుగురు కుమారులకు జైలు శిక్ష విదిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జి భానుమతి సోమవారం తీర్పునిచ్చారు. కేసు వి వరాలిలా ఉన్నాయి. మొండికుంట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సెక్రెటరీ పసుపులేటి కృష్ణ 2016 ఆగస్టు 11న మధ్యాహ్నం 3 గంటలకు మొండికుంట గ్రామానికి చెందిన కందిమల్ల సరోజనమ్మ భర్త నరసింహారెడ్డి వృద్ధురాలు తను కన్న ఐదుగురు కుమారులు కందిమల్ల సుధాకర్ రెడ్డి, కందిమల్ల అశోక్ రెడ్డి, కందిమల్ల కృష్ణారెడ్డి, కందిమల్ల వెంకటరెడ్డి , కందిమల్ల శేఖర్ రెడ్డి ఆమె బాగోగులు చూడనందున తన వృద్ధాప్యము పట్టించుకోనందున, ఉండడానికి ఇల్లు కాని, తినడానికి భోజనం కాని పెట్టనందున ఆమె గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2016 ఆగస్టు 10వ తేదీన మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంకు వచ్చి దీక్షకు కూర్చున్నది. 2016 ఆగస్టు 11వ తేదీ మూడు మధ్యాహ్నం మూడు గంటలకు స్పృహ తప్పి పడిపోయినదని భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా, మూడున్నరకు సరోజినమ్మ చనిపోయినట్లుగా ఈ విషయము పై అధికారులకు తెలియపరిచి తగు సూచనలు తీసుకొని 2016 ఆగస్టు 12న ఫిర్యాదు చేయగా అప్పుడు ఎస్ఐ పి సంతోష్ ఎఫ్ఐఆర్ నమోదు చేసుకొని, దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో కేసు విచారణ మధ్యలో కందిమల్ల అశోక్ రెడ్డి చనిపోయాడు. కోర్టులో 16 మంది సాక్షుల విచారణ అనంతరం ఆమె కుమారులపై నేరం రుజువైన దని కోర్టు భావించి ఒక్కొక్కరికి ఒక సంవత్సరం కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ప్రాసెక్యూషన్ మీరజ్ ఫిర్దోసి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం.హరి గోపాల్( కోర్టు )అశ్వాపురం పిసి ఎం ఈశ్వరరావు లు సహకరించారు.

# ఓటర్ జాబితా దరఖాస్తులు పూర్తి చేయాలి : కలెక్టర్

**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్):** జిల్లాలో ఓటరు జాబితా కు సంబంధించి, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్వోలు, తహసీల్దార్లు, బూత్ స్థాయి సూపర్వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఫారం-6 కు సంబంధించి ఇప్పటి వరకు 14586 దరఖాస్తులు రాగా, 10990 దరఖాస్తుల పరిష్కారం అయినట్లు, మిగులు దరఖాస్తుల పరిష్కారం మంగళవారం లోగా పూర్తి చేయాలన్నారు. ఫారం-7కు సంబంధించి 1329 దరఖాస్తులు వచ్చినట్లు, 641 దరఖాస్తుల పరిష్కారం జరిగినట్లు, మిగులు పెండింగ్ దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఫారం-8కు సంబంధించి 15975 దరఖాస్తులు అందగా, 8310 దరఖాస్తుల పరిష్కారం కాగా, 7665 దరఖాస్తులు పెండింగ్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.